జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 124 విశాఖపట్నం | మంగళవారం 10 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఆ ఇద్దరి కలయికతో...
# ఒకటే గుస గుసలు
## ఎవరి సీటుకి ఎసరొస్తుందనే లెక్కల్లో రెండు పార్టీల నేతలు..



అమరావతి: మామూలుగానే రాజకీయాల్లో ఇదిగో పులి అంటే అదిగో తోకన్నట్లు ఉంటుంది. అలాంటిది పదేపదే జరుగుతున్న ప్రచారం ఇద్దరు అధినేతల కలయికతో మరింత బలపడకుండా ఉంటుందా? ఏపీలో అదే జరుగుతోంది. చంద్రబాబు–పవన్‌కల్యాణ్ భేటీతో సైకిల్ పార్టీలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. నో డౌట్.. ఇక ఫ్రెండ్‌షిప్ పక్కా అని ఫిక్సయిపోతున్నారట తమ్ముళ్లు. పవన్ కల్యాణ్‌తో గతంలోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. హోటల్‌కొచ్చి మరీ కలిసి జనసేనానికి సంఘీభావం ప్రకటించారు. అయితే తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు కేడర్‌ని గందరగోళంలో పడేశాయి. చంద్రబాబును కలిసిన తర్వాత పవన్‌కల్యాణ్ ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తర్వాత పవన్ చేసిన నర్మగర్భ వ్యాఖ్యలతో టీడీపీతో పొత్తు ప్రయత్నాలకు బ్రేక్‌పడిందన్న సంకేతాలు వెళ్లాయి. కానీ హైదరాబాద్‌లో తాజా మీటింగ్ తర్వాత ఇద్దరు నేతలు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీల మధ్య పొత్తు పొడుస్తోందంటున్నారు. పొత్తులపై ఇప్పుడే ఏ నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నా కేడర్‌కి మాత్రం నేతలనుంచి సంకేతాలున్నాయంటున్నారు. ఇద్దరి భేటీ తర్వాత వైసీపీ నాయకులకు పవన్ తరపున గట్టి కౌంటర్లు ఇచ్చారు టీడీపీ నేతలు. మరోవైపు చంద్రబాబు–పవన్‌కల్యాణ్ ఏం మాట్లాడుకున్నారు, ఎలా ముందుకెళ్లబోతున్నారన్న దానిపై రాష్ట్ర స్థాయి నాయకులకు ఫోన్లు చేసి ఆరాతీస్తున్నారట తమ్ముళ్లు..పొత్తులపై ముందుగానే తేల్చేస్తే క్లారిటీ ఉంటుందంటున్నారు తమ్ముళ్లు. ఎన్ని సీట్లు ఇవ్వాల్సి వస్తుందో, ఎక్కడెక్కడ వదులుకోవాల్సి వస్తుందో ఓ అంచనా ఉంటే గందరగోళానికి తావుండదన్న మాట టీడీపీ నేతలనుంచి వస్తోంది. ఏపీలో 30 నియోజకవర్గాలకు టీడీపీ ఇంకా ఇంచార్జిలను నియమించలేదు. గ్రూపు తగాదాలతో పాటు, టికెట్‌కి పోటీ ఉన్నచోట లేనిపోని తల్నొప్పులు ఎందుకని ఇంచార్జిల విషయంలో ఆచితూచి అడుగులేస్తున్నారట చంద్రబాబు. ఇప్పుడు పొత్తు తేలితే అలాంటి నియోజకవర్గాలపైనా ఓ క్లారిటీ రావచ్చంటున్నారు. జనసేనతో పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీకి ఎన్ని సీట్లు ఇస్తారు.. ఎక్కడెక్కడ ఇస్తారన్నదానిపైనా అప్పుడే చర్చ మొదలైందని సమాచారం. ప్రధానంగా ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జనసేనకు ఎక్కువసీట్లు ఇచ్చే అవకాశం ఉందని కేడర్ చర్చించుకుంటోంది.


# జల్లికట్టు జోరు
## హెచ్చరికలు బేఖాతర్..
## ఏపీ సరిహద్దు జిల్లాల్లో మొదలైన ఆట



అమరావతి, : సంక్రాంతి సంబరాలు అంటే మన రాష్ట్రంలో కోడి పందాలు.. పొరుగున ఉన్న తమిళనాడులో జల్లి కట్టు గుర్తుకు వస్తాయి. ఈ ఏడాది వేడుకలు రాష్ట్రంలో ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. దాదాపు మూడేళ్లు కరోనా కాలం నుంచి బయటపడ్డాక ఇప్పుడిప్పుడే ప్రజా జీవనం సాధారణమైంది. దీంతో దసరా, నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరుపుకున్న జనం సంక్రాంతి సంబురాలను కూడా అంబరాన్నంటేలా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సంక్రాంతి అనగానే ముందుగా రాష్ట్రంలో కోడి పందాలకు ప్రాధాన్యత. పొంగల్‌గా పిలువబడే తమిళనాడులో జల్లికట్టుకు అత్యంత ప్రాముఖ్యత.అయితే తమిళనాడు సంప్రదాయ జల్లికట్టు మన రాష్ట్రంలో కూడా చాలా సంవత్సరాల నుంచి జరుగుతోంది. తమిళనాడు, ఆంధ్రా సరిహద్దు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జల్లికట్టు ఏటా నిర్వహిస్తున్నారు. రాను రాను కోడి పందాలు జూదానికి పేరుగా మారిపోయిన క్రమంలో పోలీసుశాఖ ఆంక్షలు విధించింది. ఇదే మాదిరిగా జల్లికట్టుపై కూడా రాష్ట్రంలో నిషేధం నడుస్తోంది. జంతు హింసను తలపించే జల్లికట్టు ఆట మానవ ప్రాణాలకు కూడా ప్రమాదంగా మారింది. ఈక్రమంలో రాష్ట్ర పోలీసుశాఖ సీరియస్‌గా పరిగణించింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు జల్లికట్టుపై పూర్తి నిషేధం విధించింది. అయినా నిర్వహకులు మాత్రం పోలీసు హెచ్చరికలు బేఖాతర్ చేస్తూ తమిళనాడు, ఏపీ సరిహద్దు ప్రాంతాలైన చిత్తూరు జిల్లాలో ఇప్పటికే జల్లి కట్టు నిర్వహించేస్తున్నారు.పండుగ సమీపిస్తున్న తరుణంలో అనేక మంది గ్రామస్తులు జల్లి కట్టు నిర్వహణకు, వేడుకకు సిద్ధమవుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరమయ్యాయి. ఏపీ, తమిళనాడు బోర్డర్ జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగే జల్లి కట్టు ఆటలో పాల్గొనేందుకు, తిలకించేందుకు, పందాలు కాసేందుకు అధిక సంఖ్యలో తమిళనాడు నుంచి కూడా తరలివస్తున్నారు.

**సంక్రాంతికి ముందే ఆట మొదలు..**

జల్లి కట్టు అంటేనే ఎద్దులను మచ్చిక చేసుకోవడం.. వాటితో పోటీ పడుతూ చేతులతో మాత్రమే ఎద్దులను లొంగదీసుకోవాలి. ఈ ప్రయత్నంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, తీవ్ర గాయాలతో అంగవైకల్యంతో మిగిలిపోవడం వంటి దురదృష్టకర పరిణామాలు జరుగుతున్నాయి. సంక్రాంతి సంబరాల కంటే ముందుగానే చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం శానంబట్లలో కొత్త సంవత్సరం తొలి రోజే జల్లికట్టు సంబరాలు ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు తమ పశువులను అందంగా అలంకరించి పరుగులు పెట్టించారు. ఈ జల్లికట్టుని చూడడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి భారీ సంఖ్యలో జనం వచ్చారు. పరుగులు పెట్టే పశువులను నిలువరించి వాటి కొమ్మలకు కట్టిన పలకలను చేజిక్కించుకునేందుకు యువకులు తెగ పోటీ పడ్డారు.పశువుల కొమ్ములకు రాజకీయ నాయకులు, సినీ హీరోల ఫోటోలతో బహుమతులను పలకులకు కట్టి జల్లికట్టులో వదిలారు. మరోవైపు జల్లికట్టుకు అనుమతి లేదని పోలీసులు తీవ్ర హెచ్చరికలు జారీ చేసినా.. తోసిరాజని ఏ మాత్రం లెక్క చేయకుండా ఆట కానిచ్చేశారు. అసలు విషయమేమిటంటే స్థానిక అధికార నాయకత్వం అండదండలు ఉండటం వల్లే నిరాటకంగా నిర్వహించారని, పోలీసు సైతం కేవలం హెచ్చరికలకు మాత్రమే పరిమితమై చూస్తూ ఉరీరకుండిపోయారనే విమర్శలు వెల్లు వెత్తాయి.



## చిరంజీవికి వెల్కమ్ చెప్పిన విజయసాయి రెడ్డి..

అమరావతి.. విశాఖ పౌరుడిని అవుతానని మెగా స్టార్ చిరంజీవి చేసిన ప్రకటనను వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి స్వాగతించారు.. విశాఖపట్నంలో నిన్న వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, తాను ఇక్కడే స్థిరపడతానని, విశాఖ పౌరుడ్నవుతానని వెల్లడించారు. భీమిలి రోడ్ లో స్థలం కొనుక్కున్నానని, త్వరలోనే ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. దీనిపై విజయసాయి రెడ్డి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ , ఏపీ ఎగ్జిక్యూటివ్ రాజధాని విశాఖలో స్థిరపడాలని నిర్ణయించుకున్న మెగాస్టార్ చిరంజీవికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని వెల్లడించారు. చిరంజీవి కొత్త చిత్రం వాల్తేరు వీరయ్య ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## ఏపీ సర్కార్ పిటిషన్ పై... తెలంగాణ, కేంద్రంకు సుప్రీంకోర్టు నోటీసులు



అమరావతి: విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలను తక్షణమే విభజించాలని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు స్పందించింది. 2014లో ఏపీ విభజన సమయంలో పార్లమెంట్ లో ఏపీ పునర్విభజన చట్టం ఆమోదించారు. అందులో పేర్కొన్న విధంగా షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన ఇప్పటికీ పూర్తి కాలేదు. దీంతో ఏపీ ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. ఈ రెండు షడ్యూళ్లకు సంబంధించి దాదాపు 91 శాతం సంస్థలు తెలంగాణలోనే ఉన్నాయని ఏపీ ప్రభుత్వం సుప్రీంకి నివేదించింది. విభజన అంశంలో తెలంగాణ నుంచి సహకారం లేదని కోర్టుకు వివరించింది. దీంతో విభజన వ్యవహారం ఆలస్యం జరుగుతోందని పేర్కొంది. ఈ సంస్థలను వెంటనే చట్టం ప్రకారం విభజన జరిగేలా చర్యలు తీసుకోవాలని సుప్రీంను కేంద్రం కోరింది. ఈ పిటిషన్ లో తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. తాజాగా తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రతివాదులుగా ఉన్న కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. షెడ్యూల్ 9, 10 లోని సంస్థలు 91% తెలంగాణలో ఉన్నాయని, ఆస్తుల విలువ రూ. 1,42,601 కోట్లని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనేనని సుప్రీంకోర్టు తెలిపింది.

## గుండెలనిండా భారంతో ఇండ్లను వీడుతున్న జనం..!



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో భూమి కుచించుకుపోతున్నది. దాదాపు 603 భవనాలు బీటలు వారాయి. ప్రమాదకరంగా ఉన్న భవనాలకు అధికారులు సీల్ వేశారు. ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో సుయి గ్రామాన్ని ఖాళీ చేయించగా.. జనమంతా కన్నీటితో తమ ఇండ్లను వీడి వెళ్తున్నారు. బాధితులనంతా మనోహర్‌భాగ్‌కు తరలించారు. బాధితులు తమ వస్తువులతో తరలివెళ్లారు. ఇండ్లను ఖాళీ చేస్తున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఫొటోలు అందరినీ భావోద్వేగానికి గురి చేస్తున్నాయి.కళ్లల్లో నీళ్లు తిరుగుతూ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ.. వెళ్లేందుకు ఇష్టం లేకపోయినా.. విధిలేని పరిస్థితుల్లో గ్రామం నుంచి వీడుతున్నారు. సీఎం ధామి ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి మీనాక్షి సుందరం జోషిమఠ్‌లోని భవనాలు, అక్కడ నివసిస్తున్న వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇదిలా ఉండగా.. జల్‌శక్తి మంత్రిత్వశాఖకు చెందిన హైపవర్ కమిటీ జోషిమఠ్‌కు చేరింది. శనివారం జోషిమఠ్‌లో అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ.. భవనాలకు చాలా పగుళ్లు వచ్చాయని, ఆయా భవనాలను వీలైనంత త్వరగా కూల్చివేయాలని ప్రభుత్వానికి సూచించింది.జోషిమఠ్‌లో 603 భవనాలు బీటలువారాయి. అధికారులు ఆయా భవనాలను పరిశీలించి.. 67 కుటుంబాలను తాత్కాలిక నివాసాలకు తరలించారు. ఇదిలా ఉండగా.. చిన్నపాటి పగుళ్లు పెరిగే ప్రమాదం ఉందని, ప్రస్తుతానికి ఈ భవనాలు నివాసయోగ్యం కాదని అధికారులు పేర్కొన్నారు. అధికారుల బృందం భవనాల్లో ఉంటున్న వారి సంఖ్య? వారు వృత్తి ఏంటీ? కుటుంబంలో ఉన్నది ఎంత మంది? ఎక్కడ శాశ్వత పునరావాసం కోరుకుంటున్నారనే వివరాలపై ఆరా తీస్తున్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## జగనన్న సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.జగనన్న ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల ఇబ్బందుల నుండే నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు వచ్చాయి అని, ఆ సంక్షేమ పథకాలతోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు రఘురామ్ ఆధ్వర్యంలో జగ్గంపేట మెయిన్ రోడ్ లో ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి 4 ఏళ్ళు అయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి.ముందుగా జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో స్వర్గయ వై యస్ ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రఘురామ్ మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్ర వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు నవంబర్6 2017 న ఇడుపులపాయలో ప్రారంభించరన్నారు, జనవరి 10, 2019 వరకు 341 రోజుల పాటు ఇచ్ఛాపురం వరకు 3,648 కిలోమీటర్లు నడిచి సుమారు రెండు కోట్ల మంది ప్రజలను కలుసుకున్నారన్నారు. జగన్ గారు చేసిన పాదయాత్ర ఇప్పటి వరకు ఏ భారతీయ రాజకీయ నాయకుడు చేయని అతిపెద్ద పాదయాత్ర అన్నారు. 6 నవంబర్ 2017న రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో జగన్ ప్రజల ముందుకు వెళ్లారు అన్నారు. ఈ పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో 5000 బహిరంగ సభలు నిర్వహించాలని అన్నారు.2019 ఎన్నికలలో ప్రజలు జగన్ ను ఆశీర్వదించి 151 స్థానాలు ఇచ్చి ముఖ్యమంత్రి ని చేసారన్నారు. ఈరోజు జగన్ పాలన పార్టీలు, కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జరుగుతుందని అన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా అవినీతి రహితంగా పాలన జరుగుతుందని అన్నారు. నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ అవుతున్నాయి అన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి ఆధ్వర్యంలో చక్కటి అభివృద్ధి, సంక్షేమపాలన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, నీలపల్లి అప్పారావు,పంపనబోయిన అప్పాజీ,బోదా శివ కుమార్ గారు ,కిలపత్తి వీరబాబు,సుబ్బి శ్రీను,బూరా గంగరాజు,ఇసరపు లోవరాజు,మువ్వల ప్రసాద్, కొత్తపల్లి చిట్టిబాబు,వేమగిరి బుజ్జి, పచ్చిపులుసు వీరబాబు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమాలను అందిస్తున్నాం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ మీటింగ్ నిర్వహించినా పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమాలను అందిస్తున్నామని పదే పదే చెబుతున్నప్పటికి, జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధంగా ప్రభుత్వం మంజూరు చేసిన వృద్ధాప్య మరియు వికలాంగుల పెన్షన్లను రూలింగ్ పార్టీ ఎమ్మెల్యే అండతో స్థానిక వైఎస్ఆర్ పార్టీ నాయకులు నిలుపుదల చేయించడం చాలా దుర్మార్గపు చర్యని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అసలు ప్రభుత్వ సంక్షేమాలన్నవి ప్రజాధనంతో అమలు చేస్తున్నారా లేదా వైసీపీ నాయకులు సొంత సొమ్ముతో అమలు చేస్తున్నారా అన్న దానిపై వివరాలు చెప్పాలని ఆయన కిర్లంపూడి ఎంపీడీవో బి సతీష్ బాబుని నిలదీశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర వేలంక గ్రామంలో జరిగిన అన్యాయంపై సోమవారం ఉదయం కిర్లంపూడి లో ఉన్న స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ఎదురుగా జనసేన పార్టీ కార్యకర్తలతో ధర్నాకు దిగారు. అనంతరం జనసేన పార్టీ కార్యకర్తలతో ఎంపీడీవో ఆఫీసులోకి చేరుకొని వేలంక గ్రామం లో మంజూరైన పెన్షన్లలను లబ్ధిదారులకు ఎందుచేత అందించలేదో సమాధానం చెప్పాలని సూర్యచంద్ర ఎంపీడీవోని నిలదీశారు. జనసేన పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వారి కుటుంబ సభ్యుల పెన్షన్లు మాత్రమే నిలుపుదల చేయడానికి గల కారణాలు ఏమిటో చెప్పి తీరాలని ఆయన ఎంపీడీవోని నిలదీశారు. పెన్షన్లు అందుకునేందుకు సోమవారం ఆఖరి రోజు కావడంతో నిలుపుదల చేసిన పెన్షన్ సొమ్మును బాధితులకు సాయంత్రం అయిదు గంటల లోపు అందించకపోతే పరిస్థితులు వేరేగా ఉంటాయని ఆయన ఎంపీడీవోని హెచ్చరించారు. అదేవిధంగా అధికారులు ఎవరైనా ప్రజా శ్రేయస్సు కోరి పని చేయాలే తప్ప అక్రమార్కులకు కొమ్ము కాస్తే మాత్రం ఎంపీడీవో ఆఫీసుకు ఎదురుగా తీవ్ర ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సూర్యచంద్ర ఎంపీడీవో కి ఘంటాపదంగా నొక్కి చెప్పారు. జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు మంజూరు అయిన పెన్షన్లు సంభందిత భాదితులకు అందించే వరకు ఎంపీడీవో ఆఫీస్ ముందు బైఠాయించే వుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాదితులు, జనసైనికులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 185 అర్జీలను స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర



అమలాపురం జనవరి 09.ప్రజాపాలన ప్రతినిధి. :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని నిర్వహి స్తోందని ఆ మేరకు ప్రతి అర్జీని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కార మార్గాలు చూపాలని కోనసీమ జిల్లా జాయిం ట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్.ఎం జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డీఆర్వో సిహెచ్ సత్తిబాబులు, అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి సుమారు 185 అర్జీలను అర్జీదారులనుండి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని,ఈ కార్యక్రమ%శీ%లో వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరి శీలించి నాణ్యతతో,సంతృప్తి కరమైన పరిష్కార మార్గాలు చూపాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఈ శివశంకర్ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఎస్సీలు కృష్ణారెడ్డి, చంటిబాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని జీవి సత్యవాణి గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు సిహెచ్ బాబు రావు జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ పాపారావు జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి పద్మశ్రీ రాణి, పౌరసరఫ రాల జిల్లా మేనేజర్ కె. తులసి, డిపిఓ వీ కృష్ణకుమారి గ్రామ సచివాలయాల నోడల్ అధికారి భీమేశ్వరరావు, స్పోర్ట్స్ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా ఉ ద్యాన అధికారి, ఎన్ మల్లికార్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు దొర, సిపిఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, మత్స్యశాఖ జె.డి షేక్ లాల్ మహ మ్మద్ కార్మిక శాఖ సహాయ కమి షనర్ నాగలక్ష్మి ,ఎంపీడీవో ప్రసాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె లక్ష్మీ నారాయణ, సర్వేనెంబర్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు గోపాలకృష్ణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు విశాలాక్షి, పశుసంవర్ధక శాఖ జె డి డాక్టర్ ఏ జైపాల్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ అధికారులు తదితరులు పాల్గొన్నా రు.

## అంగన్వాడి పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసిన ఎంపీపి మేకల శారద శ్రీనివాసరెడ్డి, ఎంపీడిఓ గంట శ్రీనివాసరెడ్డి



కారంపూడి...జనవరి09...ప్రజాపాలన... ప్రతినిధి: మండలంలోని పెదకొదమగుండ్ల పంచాయతీ పరిధిలో గల కాకానివారిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న అంగనవాడి కేంద్రాన్ని ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు పాఠశాలకు చేరుకొని రికార్డులను పరిశీలించారు. అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందటం లేదని కనీసం కోడిగుడ్లు కూడా చిన్నారులకు అందివ్వటం లేదని ఫిర్యాదులు వచ్చినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా పాఠశాలకు తనిఖీకి వెళ్లిన సమయంలో పాఠశాలలో అంగనవాడి టీచర్ లేకుండా ఆయా ద్వారా స్కూల్ నడిపిస్తుందని వారు తెలిపారు.కనీసం సెలవు కూడా పెట్టలేదని వారు అన్నారు. అంగనవాడి సూపర్వైజర్లు కూడా ఇంత అద్వాన్నంగా ఉన్న అంగనవాడి కేంద్రం గురించి పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారని ఇలా అయితే ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం పిల్లలకు ఎలా అందుతుందని వారు అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు, అంగనవాడి పి.డి కు లిఖితపూర్వకంగా వివరిస్తామని చిన్నారుల పౌష్టిక ఆహార విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీపి, ఎంపీడిఓ తెలిపారు.

## రాజకీయాలకతీతంగా ముగ్గుల పోటీలు: అంబటి రాంబాబు



సత్తెనపల్లి : ప్రజాపాలన: రాజకీయాల కతీతంగా, సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే నియోజవర్గ స్థాయి వైయస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం సత్తెనపల్లి పట్టణంలో మండల స్థాయి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయాన మాట్లాడుతూ నిత్యము రాజకీయాలతో యాంత్రికంగా జీవించే స్థితి నుంచి ఎక్కువ మంది మహిళలతో కలిసి పని చేసేందుకు, వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ ఏడాది నియోజక వ్యాప్తంగా జరుగుతున్న పోటీల్లో పదివేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు పార్టీ నుంచి బహుమతి అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది నియోజకవర్గస్థాయి విజేతల్లో ఇద్దరిని లక్షాధికారులను చేస్తున్నామని వివరించారు. అనంతరం మండల స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి ఉమాదేవి రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి నాగజ్యోతి రూ. 15 వేలు, తృతీయ బహుమతి గీతాదేవి రూ.10 వేలు, నాలుగవ బహుమతి వనజ కుమారి రూ.5 వేల చెక్కులను, ప్రత్యేక బహుమతి ప్రసన్నలక్ష్మికి అందించారు.కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్ ,ఉమెన్స్ డెవలప్మెంట్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ గీతా హసంతి, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్, వెలుగూరి శరత్, పెండెం బాబురావు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు. రాజకీయాల కతీతంగా, సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే నియోజవర్గ స్థాయి వైయస్సార్ గ్రామీణ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం సత్తెనపల్లి పట్టణంలో మండల స్థాయి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయాన మాట్లాడుతూ నిత్యము రాజకీయాలతో యాంత్రికంగా జీవించే స్థితి నుంచి ఎక్కువ మంది మహిళలతో కలిసి పని చేసేందుకు, వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ ఏడాది నియోజక వ్యాప్తంగా జరుగుతున్న పోటీల్లో పదివేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు పార్టీ నుంచి బహుమతి అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది నియోజకవర్గస్థాయి విజేతల్లో ఇద్దరిని లక్షాధికారులను చేస్తున్నామని వివరించారు. అనంతరం మండల స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి ఉమాదేవి రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి నాగజ్యోతి రూ. 15 వేలు, తృతీయ బహుమతి గీతాదేవి రూ.10 వేలు, నాలుగవ బహుమతి వనజ కుమారి రూ.5 వేల చెక్కులను, ప్రత్యేక బహుమతి ప్రసన్నలక్ష్మికి అందించారు.కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్ ,ఉమెన్స్ డెవలప్మెంట్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ గీతా హసంతి, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్, వెలుగూరి శరత్, పెండెం బాబురావు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు

## గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్



అల్లవరం జనవరి 09 ప్రజాపాలన ప్రతినిధి :గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండ పరిధిలోని దేవగుప్తం అరవ చెరువు ప్రాంతాలలో సోమవారం ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాల ఏ మేరకు అందుతున్నది వాకబు చేశారు. అదేవిధంగా గ్రామం లో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల మూలంగా ప్రభు త్వ పథకాల లబ్ధిని పొందని లబ్ధిదా రులకు రాష్ట్ర ప్రభుత్వం మే నెల డిసెంబర్ నెలలో మరొక అవకాశం ఇస్తూ చిట్ట చివరి లబ్ధిదారుని వరకు పథకాల లబ్ధిని అందజేస్తుందని వివిధ కారణాల మూలంగా అర్హులై వుండి పథకాల లబ్ధిని పొందని మిగిలిన లబ్ధిదారులు సంబంధిత గ్రామ సచివాలయాలను ఆశ్రయించి మరల దరఖాస్తులు సమర్పించిన యెడల వాటిని పునః పరిశీలించి అర్హతమేరకు లబ్ధి అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భం గా మంత్రివర్యులు దేవగుప్తంలో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకు నిర్మాణానికి గాను శంకుస్థాపన భూమి పూజ చేశారు . అదే విధంగా అరవ చెరువులో ఓహెచ్ ఎస్ఆర్ వాటర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటరావు ఎంపీపీ శేషారావు, బాపూజీ రామకృష్ణ వెంకటేశ్వరరావు సాధన శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గోదావరిలో తీస్తున్న ఇసుక పూడికలు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం లో ఉన్న ఎత్తిపోతల పథకం దగ్గర గోదావరి నదిలో మోటార్లు కు అడ్డుగా ఇసుక మేట వేయడంతో నీరు తొడుటకు తీవ్ర ఆటంకం ఏర్పడుటను గమనించిన ఎత్తిపోతల పథకం అధ్యక్షులు గోలి శ్రీనివాస్ జే. సి.బి సహాయం తో ఇసుక పూడిక ను తొలగింపచేశారుఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కూడా ఇదే విధంగా ఇసుకమేటలు వేసి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు4 గ్రామాల రైతులులకు నీరు అందుతుంది అని అన్నారు.

## పేకాట స్థావరాలపై ఎస్సై రామకృష్ణ మెరుపు దాడి



చందర్లపాడు జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో పేకాట రాయు ళ్లను ఎస్సై జి రామకృష్ణ మెరుపు దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారువారి దగ్గర నుం డి 3000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు.

## వై.ఎన్ కళాశాలలో రక్త నమూనా పరీక్షా శిబిరం




నరసాపురం, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్యర్యంలో రక్త నమూనా పరీక్ష శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.పి.వి అప్పారావు సోమవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొని తమ రక్తనమూనాలను పరీక్ష చేయించుకొని తమ బ్లడ్ గ్రూపులను తెలుసుకున్నారు. ఈకార్యాక్రమంలో మైక్రో బయోలజీ డిపార్టుమెంట్ శాఖాధిపతి వజ్ర సునీలా మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకొనుట ద్వారా ఎవరకైనా బ్లడ్ అవసరం అయినప్పుడు దానం చేయడానికి, ఒకవేళ్ళ వారికే అవసరం అయినా ఇతరుల నుండి సేకరించాటానికి ఎంతగానో ఈకార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, డాక్టర్ కె.వి.ఆర్.బి వరలక్ష్మి, జి శ్యాంబాబు, ఎన్ఎస్ఎస్ పి.ఓ ఎస్. యాకోబు, ఇ. వంశీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. కనకారావు, కళాశాల ఏవో తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన స్నేహ టీవీ 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కారంపుడి మండలం టిడిపి నాయకులు



కారంపూడి.. జనవరి09...ప్రజాపాలన... ప్రతినిధి. :పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని ప్రజా పాలన స్నేహ టీవీ 2023 క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వారు మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రిక ప్రజా పాలన పత్రిక స్నేహ టీవీ అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పంగులూరి అంజయ్య పల్నాడు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగేశ్వరరావు కారంపూడి మండలం టిడిపి మాజీ అధ్యక్షులు చప్పిడి రాము పల్నాడు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గొల్ల సురేష్ యాదవ్ కారంపుడి పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల చిన్న రత్తయ్య చింతపల్లి టిడిపి అధ్యక్షులు గమ్మిడి పూర్ణచంద్రరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాల్వ పేరయ్య కాకాని వారి పాలెం యూనిట్ ఇంచార్జ్ కోదాటి ప్రభాకర్ వాణిజ్య విభాగం నాయకులు భవిరిశెట్టి పూర్ణచంద్రరావు యూనిట్ ఇంచార్జ్ కర్నాటి మహేష్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షుడు యువత భవిష్యత్తు కోసం చేపట్టిన యువశక్తి కార్యక్రమం: జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఎం.నాజీర్



ప్రజాపాలన, తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం దామలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాజీర్ మీడియా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాజీర్ మాట్లాడుతూ జనవరి 12న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యువత భవిష్యత్తు కోసం చేపడుతున్న యువశక్తి కార్యక్రమం గురించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. యువత భవిష్యత్తు కోసం యువశక్తి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాకాల మండల ఉపాధ్యక్షులు దినేష్,మండల ప్రధాన కార్యదర్శి రహంతుళ్ళ,కార్యదర్శి షాజహాన్,సంయుక్త కార్యదర్శి మస్తాన్,హరి,జనసేన నాయకులు శ్రీ.రిజ్వాన్,మునీర్,షాహుల్, తాహీర్,జనసైనికులు ఆసిఫ్,షాహిద్,తదితరులు పాల్గొన్నారు.

## చేగొండికి చాగంటి చిన్నా శుభాకాంక్షలు



నరసాపురం, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు ఆచంట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చేగొండి సూర్యప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు, చాగంటి ఉమానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) చేగొండి సూర్య ప్రకాష్ ను ఆయన నివాసంలో కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## కొవ్వూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హెూంమంత్రి



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 75 వ రోజు కొవ్వూరు మండలంలో హెూంమంత్రి డా. తానేటి వనిత పర్యటించారు. కొవ్వూరు లోని 15 వార్డు లో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. సీఎం జగన్ తమ అర్హతను గుర్తించి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తంచేశారు. ప్రతి కుటుంబానికి అమ్మవడి, చేయూత, రైతు భరోసా, ఆసరా, పెన్షన్ వంటి నాలుగయిదు పథకాలు అందుతున్నాయని హెూంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ కు అర్హత పొందాలన్నా, పెన్షన్ తీసుకోవాలన్న వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లని గుర్తుచేశారు. కానీ సీఎం జగన్ అధికారం లోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ కి హెూం మినిస్టర్ వనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ శునకాన్ని తరిమివేద్దాం.. ఆంధ్రప్రదేశ్ ఋణం తీర్చుకుందాం..

## రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ మేడాశ్రీనివాస్ పిలుపు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రాలో సిగ్గు లేని పార్టీలకు బుద్ధి చెబుదాం. దమ్మున్న ఆంధ్రులను గద్దె నెక్కిద్దాం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రజలను కోరారు. కేసీఆర్ శునక బుద్ధికి తగిన గుణపాఠం చెప్పే కనక అవకాశం ఆంధ్రులకు వచ్చిందని, రాజకీయ స్వప్రయోజం కోసం ఇరు ప్రాంతాల మధ్య అంతర్యుద్ధం సృష్టించిన కేసీఆర్ కు చెంప పెట్టు వంటి గుణపాఠం చెప్పాలని, తెలంగాణా సంపదను దోచుకుంటున్న కేసీఆర్ ను ఆ రాష్ట్ర ప్రజలు చీ కొడుతున్నారని,తెలంగాణా అమరుల త్యాగాలను కేసీఆర్, కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని,తెలంగాణా "రజాకార్" కేసీఆర్ కు తెలంగాణా ప్రజలే బుద్ధి చెప్పటం ఖాయమని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ముసుగులో వేలకోట్లు ప్రజాధనాన్ని సొంత ఖజానాల్లోకి దారి మళ్ళించుకున్నారని,జాతీయ పార్టి ముసుగులో ఆర్థిక నేరాలకు, సామజిక నేరాలకు పాల్పడుతున్న కేసీఆర్ తో శాంతి భద్రతలకు ప్రమాదం వుందని, తెలంగాణా దళిత సమాజాన్ని మోసం చేసినోడు ఆంధ్రప్రదేశ్ దళిత సమాజాన్ని మోసం చేయరా అని,కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మురుగు వంటి వాడని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని, కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎవరితో మేచ్ ఫిక్సింగ్ అయ్యారో, ఎవరిని ముంచాలనుకుంటున్నారో రాజకోట రహస్యంగా మిగులుతుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ఉద్యమ కారులారా రాష్ట్రం పై కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయి, కేసీఆర్ అనే మేకవన్నె పులి రాష్ట్రం లోకి ప్రవేశించటానికి లక్షల కోట్లు వెదజల్లుతూ కిరాయి దారులను ఏర్పరచు కుంటున్నారని, వర్గాల వారిగా, కులాల వారిగా, ప్రాంతాల వారిగా విభేదాలను సృష్టించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అతలా కుతలం చేయటమే కేసీఆర్ ఏకైక లక్ష్యం అని, కేసీఆర్ తో ఆంధ్రప్రదేశ్ అరాచకాలకు నిధులు సమకూరుస్తుంది ఆంధ్రకు చెందిన ఇద్దరు హైదరాబాద్ సంపన్నులని, ఇదే విషయం గతం నుండి ఆర్పిసి పార్టి చెబుతునే వుందని, మన నిర్లక్ష్యంమే కేసీఆర్ కు బలహీనతగా మారిందని, కేసీఆర్ లాంటి ఉన్మాదిని తరిమి వేయటానికి ఆంధ్రులంత రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని,ప్రధాన రాజకీయ పక్షాలు రాజకీయ చదరంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, ఐఖ్యత, ఆత్మగౌరవం కోసం పనిచేయాలని,మన రాజకీయ వర్గ పోరులను జయించటానికి కేసీఆర్ లాంటి పిశాచిని ఆంధ్రప్రదేశ్ లో అతర్గతంగా ప్రోత్సహిస్తున్న వారు మాత్ర ద్రోహులుగా చరిత్రలో అపకీర్తిని మూటకట్టు కుంటారని ఆయన తెలిపారు. తెలంగాణా రాష్ట్రం లో ప్రజలను పచ్చిగా మోసం చేసిన కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ లో ఏమి ఉద్ధరిస్తాడని, స్వరాష్ట్రానికి వెన్నుపోటు, దగా చేసిన కేసీఆర్ ప్రక్క రాష్ట్రంలో మంచి చేస్తాడు అంటే ఆంధ్ర ప్రజలు నమ్మితారా ! తెలంగాణా ద్రోహి , ఆంధ్ర పిశాచి అయిన కేసీఆర్ ను బొందపెట్టే సువర్ణావకాశం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రజకు దక్కిందని, తెలంగాణా అమరుల ఋణం, ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతికకు బదులుగా కేసీఆర్ కు చెంప పెట్టు వంటి తీర్పు నిద్దాం ఆంధ్ర, తెలంగాణా వాదులు ఏకమవుదాం, కేసీఆర్ పిశాచికి పాతరేద్దాం అని,ప్రాంతీయ విద్వేషాలతో రాజకీయ పబ్బం గడుపుకునే కేసీఆర్ కుట్రలు, పాచికలు తెలంగాణాలో చెల్లకనే బి ఆర్ ఎస్ పార్టి అంటు పూతరేకు పార్టి తో జాతీయ నాయకుడుగా ఖరీదైన ప్రచారం కల్పించుకుంటున్నాడని, నీళ్లు, ఉద్యోగాలంటు తెలంగాణా ప్రజలను, విద్యార్థులను పచ్చిగా కేసీఆర్ వంచించాడని, ప్రజా జీవితానికి అర్హత లేనివాడు కేసీఆర్ అని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ముసుగులో లక్షల కోట్లు అప్పులు చేస్త తెలంగాణా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నాడని, అప్పుల ముసుగులో కేసీఆర్ 100 ల కోట్లు అవినీతి చేసారని, కేసీఆర్ ఆర్థిక అవినీతి దాహానికి 1లక్షా 20 వేల కోట్లు తెలంగాణా ప్రజల శ్రమను, సంపదను దోపిడీతో అధికార దుర్వినియోగం చేసారని, నిజా షుగర్స్ ఫ్యాక్టరి ఉద్యోగులకు మొండి చేయి చూపించారని, ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్, సిమ్మా దుర్గారావు, వర్ధనపు శరత్ కుమార్ , కారుమూరి శిరీష, కారుమూరి రత్నకుమారి, పేరూరి శివ, మట్టపర్తి తులసి, మాసా అప్పాయమ్మ , నాగూరి అన్నపూర్ణ, నాగూరి బాబీ నాగూరి దుర్గ, వనుం శ్రీను, బసా సోనియా, గుడ్ల సాయి దుర్గాప్రసాద్ , అడపా శేషగిరి , వల్లి శ్రీనివాసరావు , దోషి నిషాంత్ , నాగూరి సంజు, కొల్లి సిమ్మన్న, కోమర్తి గోపి శ్రీనివాసరావు, సుంకర వెంకట భాస్కర రంగారావు, బత్తెన శివన్నారాయణ తదితరులు పాల్గొనియున్నారు.

## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



ఉండి, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి నియోజకవర్గంలోని ఆకివీడు మండలంలో సోమవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, ఆకివీడు మండల అధ్యక్షుడు కొటికలపూడి తాతాజీల ఆధ్వర్యంలో ఆదివారం కుప్పనపూడి గ్రామ జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కుప్పనపూడి గ్రామ గౌరవ అధ్యక్షులుగా నూకల రామదాసు, నంద్యాల శివన్నారాయణలను, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బండి కొండ, గ్రామ కమిటీ సభ్యులను నియమించారు. నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు జనసేన పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని, రానున్న 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్ ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రజలకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో వారికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. గ్రామ అధ్యక్షుడు బండి కొండ మాట్లాడుతూ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకుని ఆకస్మికంగా మరణించిన గ్రామానికి చెందిన పులపాకుల శ్రీమన్నారాయణ కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల కమిటీ కార్యదర్శి తోట వాసు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి గవర లక్ష్మీ, బీసీ నాయకులు నున్న బలరాం, ఆకివీడు మండల ఉపాధ్యక్షులు అల్లాడి బాలాజీ, ప్రధాన కార్యదర్శులు నరహరిశెట్టి బాబీ, తుమ్మగంటి లక్ష్మణరావు, ఘంటా రాజేష్, కార్యదర్శులు షేక్ నదీమ్, దీపాటి సునీత, సంయుక్త కార్యదర్శులు జమ్మాని పెద్దిరాజు, బండారు లక్ష్మణరావు, సిరిగినీడి సాయికృష్ణ, దుంపగడప గ్రామ ఉప సర్పంచ్ కొట్టు నాగరాజు, ఆకివీడు కౌన్సిలర్ కొప్పిశెట్టి సత్యవతి, సీనియర్ నాయకులు గవర అనిల్, చిరంజీవి సత్యనారాయణ, రామ్ ప్రసాద్, ఇల్లాపు శివ, పలువురు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు అడుసుమల్లి భిక్షపతి మృతికి సంతాపం



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(జనవరి9): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలంలో మునమాక, అలవాల గ్రామాలలో సోమవారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ డా. చదలవాడ అరవిందబాబు పర్యటించారు. మండలంలో మునమాక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అడుసుమల్లి భిక్షపతి (75) పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మండలంలో టిడిపి బలోపేతానికి భిక్షపతి చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతి టిడిపికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అలవాల గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి నాయకులు కొర్నపాటి సంజీవరావు మాతృమూర్తి సుబ్బాయమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, టిడిపి మండల అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిష్ మార్కెట్ పనులు ప్రారంభించిన చైర్ పర్సన్



నరసాపురం, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని 11వ వార్డులో రూ.20 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో పునర్నిర్మాణం చేపట్టిన మంద సత్యనారాయణ మూర్తి ఫిష్ మార్కెట్, షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణ పనులను మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఫిష్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంట వైసీపీ నాయకులు కావలి నాని, ద్వార ప్రకాష్, శేఖర్, మునిసిపల్ ఏఈ సునీల్, ఇంజనీరింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 10, జనవరి 2023

## అప్రజాస్వామిక పోకడలు రాజకీయ సవాళ్లు

కుప్పంలో చంద్రబాబు పర్యటనలో అడ్డుకోవడాన్ని ప్రతిపక్షాలు ఖండించాయి. రాజకీయ వివాదం నడిచినా, ఆయన యాత్రలూ ప్రసంగాలూ మామూలు కంటే అధికంగా ప్రచారంతో నడిచాయి. పోలీసుల వైఖరిపై ఆయన లేఖలు రాశారు. ఆయనపై పోలీసులు కేసులు పెట్టారు. వీటి తదుపరి మలుపులు చూడవలసివుంది గానీ మొత్తంమీద టిడిపికి కోరుకున్న ఫోకస్ రానే వచ్చింది. ఒక కార్మిక సంఘానికో అంగన్‌వాడీలకో ఇంత అనుకూలత అవకాశం వుండదు. ఇదే సమయంలో భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభకు వచ్చే ప్రతినిధులను కూడా ఆపేయడం, దింపేయడం ఇందుకు ఉదాహరణ. తెలుగుదేశం హయాంలోనూ ఇలాంటి అప్రజాస్వామిక ప్రతిబంధకాలు తీవ్రంగానే వుండేవి. మోడీ ప్రభుత్వం సంగతి చెప్పక్కరలేదు. తెలంగాణలోనూ యాత్రలను అడ్డుకోవడం వంటివి చూశాం. అందుకే హక్కుల రక్షణ అన్నది ఏ ఒక్కరికో లేక ఏ ఒక్క పార్టీకో సంబంధించిన సమస్య కాదు. సరికదా సామాన్య ప్రజానీకానికి మరింత ముఖ్యం. ఒక ధోరణిగా పాలక వర్గాలు దాడి చేస్తున్నప్పుడు ప్రజలు, ప్రజాతంత్రవాదులకు మరింత అప్రమత్తతా అవసరమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, ప్రతిపక్షాల నిరసన ఇప్పుడు జీవో నెంబర్1పై కేంద్రీకృతమై వున్నాయి. ఇటీవల కందుకూరు, గుంటూరులలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభలూ సందర్భాలలో సంభవించిన మరణాలను కారణంగా చూపి జగన్ ప్రభుత్వం ఈ జీవో తీసుకొచ్చింది. ఆ విషాద ఘటనలు నిస్సందేహంగా చాలా బాధాకరమైనవి. ఆధ్వర్యం వహించిన తెలుగుదేశం, వారి నాయకులు, అభిమానులు తప్పక భద్రతా చర్యలు తీసుకోవలసింది. కనీసం రెండవ ఘటనైనా జరగకుండా చూడాల్సింది. అదే సందర్భంలో వరుసగా రెండవసారి కూడా ఇలాంటి తప్పు జరగడానికి పోలీసుల పాత్ర లేదా నిఘా లోపం తక్కువ కాదు. జరిగిన ఈ దుర్ఘటనలను సాకుగా చూపి రాష్ట్రంలో మరెక్కడా రోడ్‌షోలు జరగకూడదని నిర్ణీత ప్రదేశాల్లో, స్థలాల్లో అది కూడా పోలీసులు పూర్తి అనుమతినిచ్చిన తర్వాత మాత్రమే సభలు, సమీకరణలు జరుపుకోవాలని ఉత్తర్వునివ్వడం దారుణం. రోగమొకటైతే మందొకటి ఇచ్చిన చందం. చాలా కాలంగా ప్రజా ఉద్యమాలు కార్మిక ఉద్యోగ నిరసనలు, రాజకీయ పార్టీల పిలుపులు పర్యటనలు విఫలం చేయడానికి పోలీసులు గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు చేయడం సర్వసాధారణం అయిపోయింది. ముందుగానే వాటిని అడ్డుకుంటూ ప్రత్యేక ఉత్తర్వులు ఆంక్షలు, పొలిమేరల్లో అరెస్టు చేయడం జరిగిపోతున్నది. అంగన్‌వాడీలు, వివోఏలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ ఈ చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నవారే. ఇటీవలనే విశాఖపట్నంలో జనసేన అధినేత పర్యటన విషయంలోనూ అదే చూశాం. వామపక్ష నాయకులకు ఇది నిరంతర అనుభవమే. గతంలో తమ పాలనలో ఇదే విధానం అనుసరించిన తెలుగుదేశం ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటు న్నది. ఈ నేపథ్యంలో జీవో1 తీసుకొచ్చిన తర్వాత కదలికలపై ఆంక్షలు తప్పవని అన్ని ప్రతిపక్షాలూ భావిస్తున్నాయి. ఆందోళన చెందుతున్నాయి. నిజానికి ఈ విషాద ఘటనలను ముందు జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ అఖిలపక్ష సమావేశం నిర్బంధాలను, ఆంక్షలను అడ్డుకోవాలని పిలుపు నిచ్చింది. ఇంతలోనే టిడిపి సభల్లో ఈ మరణాలు సంభవించాయి. అలాంటివి జరగకుండా అడ్డుకోవాలనే పేరిట జీవో వెలువడింది.

టిడిపి సభలలో నాలుగు రోజుల వ్యవధిలోనే రెండు తొక్కిసలాటలు జరిగాయి గనక ఆ పార్టీ నాయకత్వం ప్రధాన బాధ్యత కాదనలేనిది. కందుకూరులో ఇరుకైన స్థలంలో కటౌట్లు, ఫ్లెక్సీలు పెట్టి మరింత ఇరుకు చేయడం పక్కనే డ్రైనేజీ నుంచి భద్రత లేకపోవడం నిర్లక్ష్య ఫలితాలే. కానీ ఇరుకు రోడ్లలో సభలు పెట్టి వచ్చిన వారిని ఎక్కువచేసి చూపుతు న్నారని ఆరోపించే ప్రభుత్వం పోలీసులు ముందే ఎందుకు చర్య తీసుకోలేదనేది కూడా ప్రశ్నే. నాలుగు రోజులలో అదీ నూతన సంవత్సరాన గుంటూరు వంటి కేంద్రంలో దానధర్మాలతో కలగలిపి రాజకీయ సభ పెట్టినప్పుడు పోలీసులు మరింత జాగ్రత్త పాటించవ లసింది కదా? ఉయ్యూరు ఫౌండేషన్ పేరిట ఈ కార్యక్రమం జరిగినా టిడిపి ప్రత్యక్ష పాత్ర కనిపిస్తూనే వుంది. ఉచితాలపై నిరంతర చర్చ జరుగుతుండగా రాజకీయ సభలో దానాలు చేస్తామని టోకెన్లు ఇచ్చి మరీ రప్పించడం తీవ్రమైన విషయమే, వారికి కొద్ది సమయం ఇచ్చి ఆపేయడం మరింత తొక్కిసలాట ఎవరైనా వూహించగలరు. ఘటన జరిగిన తర్వాతనైనా పశ్చాత్తాపంకన్నా ఎదురు దాడి అధికంగా వుంది. టిడిపి కావాలనే ఇదంతా చేసిందని వైసీపీ అంటే, వైసీపీ వారే కుట్రతో ఇదంతా జరగడానికి కారకులైనారని టిడిపి తీవ్ర ఆరోపణ చేస్తున్నది. ఉభయులూ తమ ఆధారాలు చెప్పడం లేదు. రెండు ఘటనల నిర్వాహకులను అరెస్టు చేస్తే కోర్టు విడుదల చేసింది. ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. సభలలో తొక్కిసలాటకు కారణమైన వారిపై దర్యాప్తు న్యాయపరమైన చర్య తీసుకోవడం జరగాలి. పోలీసులు ఎందుకు ఉపేక్ష వహించారా అన్నదీ చూడాల్సిందే. మొత్తంగా ఈ దుర్ఘటనల నుంచి రాజకీయ పార్టీలు, సంస్థలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది చర్చ జరిపి సూచనలు చేయొచ్చు. అవసరమైతే అఖిలపక్షం జరపొచ్చు. దానికి బదులు రోడ్ల పక్కన సభలే పెట్టరాదనీ, రోడ్ షోలు కుదరవనీ జీవో ఇవ్వడమేమిటి? ఎవరిది తప్పు ఎవరికి శిక్ష? రెండు చోట్ల జరిగిన ఘటనలకు ఇంకెక్కడా సభలే వద్దనడం ఏం ప్రజాస్వామ్యం?కుప్పంలో చంద్రబాబు పర్యటనలో అడ్డుకోవడాన్ని ప్రతిపక్షాలు ఖండించాయి. రాజకీయ వివాదం నడిచినా, ఆయన యాత్రలూ ప్రసంగాలూ మామూలు కంటే అధికంగా ప్రచారంతో నడిచాయి. పోలీసుల వైఖరిపై ఆయన లేఖలు రాశారు. ఆయనపై పోలీసులు కేసులు పెట్టారు. వీటి తదుపరి మలుపులు చూడవలసివుంది గానీ మొత్తంమీద టిడిపికి కోరుకున్న ఫోకస్ రానే వచ్చింది. ఒక కార్మిక సంఘానికో అంగన్‌వాడీలకో ఇంత అనుకూలత అవకాశం వుండదు. ఇదే సమయంలో భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభకు వచ్చే ప్రతినిధులను కూడా ఆపేయడం, దింపేయడం ఇందుకు ఉదాహరణ. తెలుగుదేశం హయాంలోనూ ఇలాంటి అప్రజాస్వామిక ప్రతిబంధకాలు తీవ్రంగానే వుండేవి. మోడీ ప్రభుత్వం సంగతి చెప్పక్కరలేదు. తెలంగాణలోనూ యాత్రలను అడ్డుకోవడం వంటివి చూశాం, అందుకే హక్కుల రక్షణ అన్నది ఏ ఒక్కరికో లేక ఏ ఒక్క పార్టీకో సంబంధించిన సమస్య కాదు. సరికదా సామాన్య ప్రజానీకానికి మరింత ముఖ్యం. ఒక ధోరణిగా పాలకవర్గాలు దాడి చేస్తున్నప్పుడు ప్రజలు, ప్రజాతంత్రవాదులకు మరింత అప్రమత్తతా అవసరమవుతుంది. అనుమతి అంత తేలిగ్గా ఇచ్చేట్టయితే ఇక ప్రత్యేకంగా ఈ జీవో అవసరమే అయ్యేది కాదు. ఏ ప్రత్యేకతా లేని ఉత్తుత్తి జీవో అయితే ఎత్తివేయడానికి అభ్యంతరమేమిటి? దీనివల్ల సినిమా వేడుకలకు కూడా అనుమతి నిరాకరిస్తున్నారని మరోసారి సినిమానూ రాజకీయాలను కలగాపులగం చేసే ప్రయత్నమూ జరిగింది. ఎట్టకేలకు బాలకృష్ణ చిత్రం ఫంక్షన్ ముగిసి చిరంజీవి చిత్ర వేడుకకు రంగం సిద్ధమవడం మంచి పరిణామమే. కందుకూరు, కుప్పం పరిణామాలపై మీడియాలో షరామామూలుగా రెండు రకాల కథనాలూ నడుస్తున్నాయి.

# పాకిస్థాన్ పాలిట భస్మాసురులు




అరబిక్ (అరబ్బి)లో తాలిబ్ అంటే విద్యార్థి. పష్తూన్ తెగకు చెందిన ముల్లా మహమ్మద్ ఒమర్ (ఒంటికన్ను ఒమర్) 1989లో పాకిస్థాన్‌లోని మదర్సా విద్యార్థులతో ఈ మిలిటెంట్ గ్రూపును స్థాపించాడు. దీనితోపాటు.. అందులో ఒక భాగమైన హక్కానీ నెట్‌వర్క్ బలోపేతం కావడానికి దోహదపడ్డ 'హక్కానీ యూనివర్సిటీ' కూడా పాక్ గడ్డపైనే ఉంది. పాలుపోసి పెంచిన పాకిస్థాన్‌పైనే ఇప్పుడు తాలిబాన్ బుసలు కొడుతోంది. మూడుదశాబ్దాల క్రితం అఫ్ఘానిస్థాన్‌ను హస్తగతం చేసుకోవడానికి తాలిబాన్లు పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగారు. ముల్లా ఒమర్ తొలుత అఫ్ఘానిస్థాన్ నుంచి సోవియట్లను తరిమేయడమే లక్ష్యంగా పనిచేశాడు. ఆ తర్వాత ప్రభుత్వంపై పౌర యుద్ధాన్ని ప్రారంభించాడు. 1996కల్లా కాందహార్ మొదలు.. రాజధాని కాబూల్ దాకా తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. షరియత్ చట్టాలను కఠినంగా అమలు చేశాడు. అమెరికా ట్విన్‌టవర్స్ (9/11)పై దాడిలో కీలక సూత్రధారి, అల్-ఖాయిదా ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇవ్వడంతో అమెరికా, బ్రిటన్, నాటో దళాలు తాలిబాన్లపై యుద్ధం ప్రకటించి, అధికారంనుంచి తరిమికొట్టాయి. రెండు దశాబ్దాల తర్వాత, 2021 ఆగస్టు 15న తాలిబాన్లు మళ్లీ అఫ్ఘాన్‌ను కైవసం చేసుకున్నారు, తిరిగి షరియత్ చట్టాలను అమలు చేస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ తాలిబాన్ల వశమవ్వగానే, తొలుత మద్దతు ప్రకటించింది చైనా, పాకిస్థానే. అప్పటి పాక్ ప్రధాని తాలిబాన్ల విజయంపై ప్రశంసలు కురిపించారు. అమెరికా తన సైనికులను ఉపసంహరించుకున్నందుకు అధ్యక్షుడు జో బైడెన్‌ను అభినందించారు. 'బానిసత్వ సంకెళ్లు తెంచుకున్న తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అగ్రరాజ్యాలు ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాశ్చాత్య సంస్కృతిని అంటగట్టి.. బానిసత్వం కంటే అధ్వాన పరిస్థితుల్లోకి నెట్టేస్తున్న తరుణంలో ఆ సంకెళ్లను తెంచుకోవడం చాలా కష్టం. కానీ, అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు దాన్ని అధిగమించారు' అని ప్రశంసించారు. ఓ దశలో ప్రభుత్వ ఏర్పాటులో సంప్రదాయ తాలిబాన్లు, హక్కానీ నెట్‌వర్క్ మధ్య విభేదాలు తలెత్తితే అప్పటి పాక్ ఐఎస్ఐ చీఫ్ హమీద్ ఫయాజ్ ఆగమేఘాల మీద కాబూల్ వెళ్లి మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరించారు. అప్పట్లో తాలిబాన్లు పాకిస్థాన్ తమకు రెండో ఇల్లు వంటిదని ప్రకటిస్తే.. పాక్ సర్కారు ఉబ్బితబ్బిబైపోయింది. ఇప్పుడు తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్‌లో అనుసరించిన వ్యూహాన్నే పాకిస్థాన్‌లోనూ అమలు చేస్తున్నారు. పాకిస్థాన్ తాలిబాన్లు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలూచిస్థాన్‌లలో పాగా వేసి, సైన్యం, పోలీసులే టార్గెట్‌గా దాడులు చేస్తున్నారు. పంజాబ్ ప్రావిన్సులోనూ ఇద్దరు నిఘా అధికారులను చంపారు. చిన్నా చితకా ఉగ్ర సంస్థలను తమలో కలుపుకొంటున్నారు. వాయువ్య పాకిస్థాన్‌లో టీటీపీకి చెప్పుకోదగ్గపట్టుంది. అక్కడున్న ఇస్లామిక్ స్టేట్ (డాయిష్), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)లను టీటీపీ విలీనం చేసుకున్నట్లు పాక్ నిఘా సంస్థలు అంటున్నాయి. చిన్నాచితకా మిలిటెంట్, వేర్పాటువాద, ఉగ్ర సంస్థలనూ కలిపేసుకొనే దిశగా టీటీపీ కదులుతోంది. స్థానిక యువతను పెద్ద సంఖ్యలో నియమించుకుంటున్నారు. ఇలా క్రమ పద్ధతిలో పాక్ వాయవ్య ప్రాంతంనుంచి ఇతర ప్రాంతాలకూ వారు తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తారని అఫ్ఘానిస్థాన్ అనుభవాలు చెబుతున్నాయి. అమెరికా-నాటో దళాలు అఫ్ఘానిస్థాన్‌ను వీడినప్పుడు వదిలి వెళ్లిన అధునాతన ఆయుధాలే ఇప్పుడు అఫ్ఘాన్లకు, టీటీపీకి బలం. వాటి విలువ 85 బిలియన డాలర్లకుపైనే. వీటికి తోడు నాటో దళాలకు చెందిన 22వేల వాహనాలు అఫ్ఘాన్‌లోనే ఉన్నాయి. అమెరికా దాదాపు 64 వేల మెషీన్‌గన్లను వదిలి వెళ్లింది. ఎం-16, ఎం-4, ఏకే-47 రకానికి చెందిన మరో మూడున్నర లక్షల ఆయుధాలు కూడా అఫ్ఘానిస్థాన్‌లోనే ఉన్నాయి. లక్షన్నర అధునాతన కమ్యూనికేషన్ సెట్లను నాటో దళాలు వదిలిపెట్టాయి. అమెరికా, -నాటో వదిలిన ఆయుధాలకు విడిభాగాలను అఫ్ఘాన్‌కు సరఫరా చేసింది కూడా పాకిస్థానే. అప్పట్లో కొన్ని తుపాకులు పాక్‌కు రవాణా అయ్యాయనే వార్తలు వచ్చినప్పుడు అవి భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే ఉగ్రశక్తుల కోసమేనని అంతా భావించారు. కానీ, అవి ప్రధానంగా టీటీపీకి అందినట్లు గత ఏడాది నవంబరు నుంచి పాక్‌లో జరుగుతున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి. అధునాతన రాకెట్ లాంచర్లు, తుపాకులతో పాక్ సైన్యంపై టీటీపీ దాడులు జరుపుతోంది. టీటీపీ విషయంలో పాకిస్థాన్ ప్రస్తుతం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నది. ప్రధాని షహబాజ్ షరీఫ్, విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో తాలిబాన్లను కఠినంగా అణిచివేస్తామని చెబుతుంటే, నిన్నమొన్నటి వరకు అఫ్ఘాన్‌పై సర్జికల్ దాడులకు సిద్ధమని ప్రకటించిన అంతర్గత వ్యవహారాల మంత్రి సనాఉల్లా మాత్రం టీటీపీతో చర్చలకు సిద్ధమంటున్నారు. తమ గడ్డపై పోరుకు పాక్ సిద్ధపడితే.. 1971 యుద్ధంలో భారత్ ముందు మోకరిల్లిన పరిస్థితే పాకిస్థాన్‌కు ఎదురవుతుందంటూ తాలిబాన్లు ట్వీట్ చేశారు. టీటీపీ తన క్యాబినెట్‌ను ప్రకటించగానే, అగ్రరాజ్యం అమెరికా తమకు పాక్ మిత్రదేశమని పునరుద్ఘాటించింది.

సరిహద్దు భద్రతకు 15 మిలియన్ డాలర్లను ప్రకటించింది. ఉక్రెయిన్ -రష్యా యుద్ధం విషయంలో అమెరికాది తెరవెనక పాత్రే అని తేలినస్థితిలో, మిత్రదేశం చైనాకు ఇప్పుడు పాక్ కంటే అఫ్ఘానే ఎక్కువైన నేపథ్యంలో తాలిబాన్లపై పోరుకు పాక్ సిద్ధపడుతుందా? అన్నది ప్రశ్న. ఆర్థిక సమస్యలతో విదేశాల్లో ఉన్న స్థిరాస్తులను కూడా అమ్ముకుంటున్న పాకిస్థాన్ ఈ కొత్త విపత్తును ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# అంబేద్కర్ జీవన చిత్రం భారతీయ చిహ్నం

డా.బి.ఆర్.అంబేద్కర్ ఒక గొప్ప చారిత్రక పురుషుడు. ఆయన పుట్టకముందటి భారతదేశం వేరు. ఆయన పుట్టిన తరువాత భారతదేశం వేరు. ఈ భారతదేశ స్వరూప స్వభావాలు మార్చిన మహోన్నతమైనటువంటి వ్యక్తిత్వం ఆయనది. భారతదేశం యొక్క స్వరూప స్వభావాలు ఆయన ఆలోచనతో మారిపోయాయి. అంటరాని ప్రజల జీవన వ్యవస్థల్లో వెలుగు దివ్వెలు వెలిగించిన మేధో సూర్యుడు ఆయన. ఆ మహానుభావుడి 125 అడుగుల స్మృతి వనం కోసం ఆంధ్రప్రదేశ్ మహాసభ గొప్ప పోరాటం నిర్వహించింది. చరిత్రలో కనీ వినీ ఎరుగని బ్లూ మార్చ్‌ని గుంటూరులో పెద్ద ఎత్తున చేయగలిగింది. ఆ పోరాటంతో అప్పటి ప్రభుత్వం దిగి వచ్చి స్మృతి వనం నిర్మాణానికి అంగీకరించింది. ఇప్పటి ప్రభుత్వం ఈ స్మృతి వనాన్ని విజయవాడ నడిబొడ్డులో కట్టాలని నిర్ణయించడం ఒక చారిత్రక సందర్భం.విజయవాడ పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్స్‌లో అంబేద్కర్ స్మృతివనం 2023 ఏప్రిల్ 14 కల్లా పూర్తిచేస్తామని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున గారు ప్రకటించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతోత్సవాల సందర్భంగా, ఈ స్మృతివనం రూపకల్పన పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు ఒక చారిత్రక, సామాజిక, సాంస్కృతికమైన గుర్తింపు వస్తుంది. డా.బి.ఆర్.అంబేద్కర్ మేధావిగా, ఆలోచనా పరుడిగా, ప్రపంచాన్ని మార్చే సూత్రాలు నిర్మించే సామాజికవేత్తగా, తత్వవేత్తగా వంద దేశాలకు పైగా తెలిసిన నామవాచకం ఆయనిది. ఈ 125 అడుగుల విగ్రహం పూర్తైన తర్వాత ప్రపంచవ్యాప్తంగా బుద్ధుడు, అంబేద్కర్ అభిమానులంతా పర్యాటకులుగా వస్తారు. దానివల్ల ప్రపంచ కీర్తి ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది. అంబేద్కర్ లైబ్రరీ ఆ స్మృతి వనంలో నిర్మించడం వల్ల ఆయన గ్రంథాలు, ఆయనపై రాయబడిన గ్రంథాలు, ఆయన పరిశోధించిన గ్రంథాలు ఇవన్నీ పరిశోధకులకు, పాఠకులకు లభ్యమవుతాయి. అంబేద్కర్ రచనల ముద్రణాలయం నిర్మించడం వల్ల అంబేద్కర్ సాహిత్యం నిరంతరంగా ప్రచురించబడి ప్రాథమిక స్కూళ్లకు, హైస్కూళ్లకు, కాలేజీలకు, విశ్వవిద్యాలయాలకు అవి చేర్చబడడం ద్వారా విద్యార్థులలో అంబేద్కర్ మీద అవగాహన పెరిగి లౌకికవాద భావజాలం, కులనిర్మూలనా సిద్ధాంతం విస్తృతమౌతుంది. అంబేద్కర్ స్మృతి



వనంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంతో పాటు మహాత్మా పూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, సంత్ రవిదాస్, సాహూ మహారాజ్, జిలకరీ బాయి, రమాబాయి, భీమాబాయి, రాంజీ సత్పాల్, సావిత్రీ బాయి పూలే వంటి వారి విగ్రహాలు రూపొందించడం ద్వారా సాంస్కృతిక విప్లవ యోధుల జీవన గాథలు స్మృతి పథంలోకి వస్తాయి. అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్‌ను స్మృతి వనంలో రూపొందించడం వల్ల ఎందరో పరిశోధకులు దేశ, విదేశాల వాళ్ళు స్మృతి వనంలో చదువుకునే అవకాశం ఉంటుంది. అంబేద్కర్ స్మృతివనం రూపొందే సమయంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ చంద్రబాబు కాలంలో ఎంతో పోరాటం చేసింది. అది ఇప్పటికి సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కనీసం దానికి 500 కోట్ల రూపాయలు కేటాయిస్తేనే అందులో ఈ ప్రతిపాదించిన అంశాలన్నీ రూపొందవు. ఇప్పటికి 200 కోట్లు కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్మాణం విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. దీని రూపకల్పనలో ప్రత్యేక అధికారిని కూడా ప్రకటించాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ ప్రపంచ దార్శనికుడు. భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య, లౌకికవాద, భావజాలాన్ని బౌద్ధ సూత్రాల ద్వారా ప్రతిపాదించిన దార్శనికుడు. డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా నిర్మించబడుతున్నాయి. లక్నోలో నిర్మించబడిన అంబేద్కర్ పార్క్ ప్రపంచ పర్యాటకులను ఆకర్షించి ఉత్తరప్రదేశ్‌కి ఎంతో ధనాన్ని చేకూరుస్తుంది. ఆగ్రాలోని తాజ్ మహల్‌కు, ఇప్పుడు అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయానికి ప్రత్యామ్నాయ భావజాలం అంబేద్కర్ స్మృతి నిర్మాణంలో, వివిధ ప్రదేశాలలోని అంబేద్కర్ పార్క్‌ల్లోనూ ఉంటుంది. మహారాష్ట్ర గవర్నమెంట్ అంబేద్కర్ రచనలు ఇంగ్లీష్‌లోనూ, మరాఠీలోనూ ముద్రించడం వల్ల ప్రపంచఖ్యాతి పొందింది. అంతేగాక ఇంగ్లీష్ ప్రచురణల వల్ల లండన్, అమెరికా వంటి దేశాల లైబ్రరీలకు పుస్తకాలు అందించి ఎంతో కీర్తిని, స్ఫూర్తిని మహారాష్ట్ర ప్రభుత్వం పొందుతుంది. చైనా వారు, జర్మనీ వారు, ఫ్రాన్స్ వారు, ఇంకా ఎన్నో ఇతర దేశాల వారు తమ తమ భాషల్లో అంబేద్కర్ రచనల్ని అనువదింపజేసుకుని అంబేద్కర్ భావాల్ని తమ దేశాల పాలనలో అన్వయించుకుంటున్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు, తాత్త్విక భావనలు ఈ రోజు రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి ఎంతో అవసరమైనవి. అనుసరణీయమైనవి. ప్రధానంగా అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు వల్ల స్త్రీ విముక్తికి బాటలు వేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ "కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు" అనే వారి భావనలు ప్రజల్లో, విద్యార్థుల్లో, స్త్రీలలో నాటుకోవడం ద్వారా విద్య విజ్ఞానవంతమౌతుంది. ఈ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ద్వారా స్త్రీలు తమ విముక్తి దాతను గురించి విస్తృతంగా తెలుసుకుంటారు. దళితులు, బహుజనులు, మైనారిటీలు తమ ఆర్థిక, రాజకీయ, సాంఘిక హక్కులను స్మృతి వనంలో రాయబడిన సూక్తుల ద్వారా తెలుసుకుని చైతన్యవంతులవుతారు. అంబేద్కర్ రూపొందించిన చట్టాలు, వ్యవసాయ విస్తృతికి, ఆర్థికసంపద అభివృద్ధికి, విద్యా ప్రమాణాల ఉన్నతికి, వ్యక్తిత్వ నిర్మాణ దక్షతకి అక్కడ రాయబడిన సూత్రాలు, ధర్మాలు, సూక్తులు ఉపయుక్తమౌతాయి. అంబేద్కర్ స్మృతివనం ఆంధ్ర దేశానికే కాక భారతదేశానికే ఒక మణిదీపం అవుతుంది. దాని నిర్మాణం ఒక చారిత్రక గమనం. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ తన పోరాట క్రమం నుండి సాధించింది. 1989 ఎస్.సి., ఎస్.టి. ఎట్రాసిటీ ప్రివెన్షన్ ఆక్ట్‌ను కూడా సాధించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని చేపట్టడం హర్షణీయం.. అలసత్వం లేని అభ్యుదయ ప్రగతి భావంతో ఇది నిర్మించాల్సి ఉంది. అశోకుడు బౌద్ధ స్థూప నిర్మాణాల ద్వారా చరిత్రకు ఊతమిచ్చినట్టే భారతదేశ చరిత్రకు ఈ స్మృతి వనం ఒక చారిత్రక సింబల్ కావడం ఒక చారిత్రక సత్యం. పార్టీలకు, భావజాలాలకు అతీతంగా ఈ స్మృతివనాన్ని ప్రోత్సహించడం అందరి బాధ్యత. కాశీ నుంచి కన్యాకుమారి వరకూ అంబేద్కర్ విగ్రహాల స్ఫూర్తి, చైతన్యం భారతదేశానికి దిక్సూచిగా ఉంది. పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం, పార్లమెంట్ ఎదురుగా ఆయన నిలువెత్తు స్ఫూర్తివంతమైన విగ్రహం రాజ్యాంగ నీతిని నిరంతరంగా గుర్తు చేస్తుంది. ఈ స్మృతి వన నిర్మాణంలో మనమందరం భాగస్వాములవుదాం. చరిత్రలో ప్రేమ, కరుణ, ప్రజ్ఞలతోనే ఏ నిర్మాణమైనా జరుగుతుంది.

డా. కత్తి పద్మారావు
దళితోద్యమ నిర్మాత
9849741695

## అభివృద్ధి తెలియని ముఖ్యమంత్రి జగన్



నరసాపురం, జనవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నరసాపురం మండలం సీతారాంపురం నార్త్ గ్రామంలో ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి ప్రజల సమస్యలను ఆరా తీశారు. ఆయా సమస్యలపై తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం రామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గత మూడున్నర ఏళ్లలో నిత్యవసర వస్తువుల ధరలు, మద్యం ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి పనులు భారీగా పెంచి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ కు బటన్ నొక్కడం తప్ప రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలో తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, చినిమిల్లి యుగంధర్, దొంగ శ్రీరామచంద్రుడు, అడబాల మురళీకృష్ణ, ముక్కు బాబురావు, దొంగ వీరాస్వామి, మెరిపే దాసు, అనంత నందికేశ్వరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నాటి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ-తప్పకుండా పాటించిన మహానీయుడు జగన్మోహన్ రెడ్డి

జి.కొండూరు:జనవరి 09: (ప్రజాపాలన ప్రతినిధి) : మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,నాడు-నేటి ముఖ్యమంత్రి వైఎన్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రజా సంకల్ప యాత్రలో గ్రామా,గ్రామాన తిరిగి



ప్రజా సమస్యలు తెలుసుకోవడమే కాకుండా,ఆనాడు ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచ-తప్పకుండా అమలపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గంలో వైస్సార్ సీపీ కార్యకర్తలు,అన్ని వర్గాల ప్రజలు ప్రజాసంకల్పయాత్ర నేటికి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా, నియోజవర్గంలో సంబరాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం శక్తి నగర్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు వసంత ముఖ్య అతిథిగా పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగానే "జై జగన్ –జై జై జగన్ –జోహార్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటూ" నినాదాలు చేశారు. ఏపీలో ప్రజాసంకల్పయాత్ర ద్వారా ఆనాడు జగన్ చరిత్ర సృష్టించారని వసంత తెలిపారు. అలాగే ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,జగనన్న పేదల కన్నీళ్లను తుడిచారన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుమ్మడవరుపు రవీంద్ర రాణా బాబు,పలువురు వైసీపీ నేతలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 18 సొసైటీల్లో 4.5కోట్ల వ్యయంతో కొత్త భవనాలు- ఆధునికరణ పనులు ఏర్పాటు: ఎమ్మెల్యే వసంత

జికొండూరు:జనవరి 09:(ప్రజాపాలన ప్రతినిధి,):మైలవరం నియోజవర్గంలో 28 సొసైటీలు ఉండగా, వీటి లో 18 సొసైటీల్లో 4.5 కోట్ల వ్యయంతో కొత్త భవన సముదా



యాలు,ఆధునికరణ పనులు చేసినట్లు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. మైలవరం మండలలోని చంద్రాలలో 32.75 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించునున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,భవన నిర్మాణానికి కేడీసీసీ బ్యాంకు చైర్ పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు,కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుమ్మడవరుపు రవీంద్ర రాణా బాబు కలిసి సోమవారం ఎమ్మెల్యే వసంతతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,నియోజవర్గంలో శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేసినప్పుడే,మనసుకు తృప్తి కలుగుతుందన్నారు. నాడు-నేడు క్రింద పాఠశాల భవనాలు,ఆసుపత్రుల అభివృద్ధికి కోట్లాది రూపాయలను ఖర్చు చేసినట్లు వసంత తెలిపారు. అలాగే అభివృద్ధితో పాటు,సంక్షేమ పథకాలు కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గంలో 20 వేలమందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే,చంద్రాలలో 360 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశామన్నారు. అలాగే సొసైటీల ద్వారా తక్కువ వడ్డీలకి అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నదాతల శ్రేయస్సు కోసం జగనన్న ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

# వైభవంగా సంక్రాంతి సంబరాలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈరోజు వాసవీ క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో బొండాడా రాజేష్, సౌమ్య దంపతులు క్లబ్స్ అధ్యక్షులుగా జరిగాయి. ఈ సంక్రాంతి సంబరాలలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా జడ్పీటీసీ బిందుమాధవీ రఘురామ్ మాట్లాడుతూ జగ్గంపేట వాసవీ క్లబ్, వనితా క్లబ్ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సేవలో ముందుంటుంది అని కొనియాడారు,వనితా క్లబ్ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటామని మహిళల్లో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందడానికి ఉపయోగ పడతాయన్నారు. స్నేహ భావం, సేవా, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ క్లబ్స్ లక్ష్యాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, వాలు జడ పోటీలు, గాలిపటం పోటీలు, ముగ్గులు పోటీలు నిర్వహించారు,పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారిలో ఎంపిక చేసి, విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పలు ఆట పాటలలో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు, కార్యక్రమంలో పలువురు మహిళలు, వైశ్య ప్రముఖులు కొత్త కొండబాబు,మానేపల్లి బంగార్రాజు, బొండా నూకరాజు, కంచర్ల బాబు పాల్గొన్నారు.

# అంగన్వాడి లో వైద్య సేవలు



పొన్నూరు జనవరి9 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం లోని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్. షేక్ హుస్సేన్ ,వైద్య బృందం సోమవారం దండమూడి గ్రామములోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య సేవలు అందించారు. కేంద్రంలోని చిన్నారుల బరువు, ఎత్తు తోపాటు ఆరోగ్య స్థితిగతులు పరీక్షించి కేంద్రం కార్యకర్త పిడి. విజయలక్ష్మి ని ప్రతి చిన్నారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువైన ఆహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందించాలని అలానే కేంద్ర పరిధిలోని తల్లులు, గర్భిణీలు, బాలింతల వివరాలను ఎప్పటికప్పుడు స్థానిక వైద్య సిబ్బందికి తెలియపరచాలని సూచించారు. కార్యక్రమంలో108 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



పొన్నూరు జనవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్ ఫారం పై సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతి చెందాడు. తెనాలి రైల్వే ఎస్సై ఎల్ సరస్వతి కథనం ప్రకారం నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నెంబర్ 1 లో మృతుడు లుంగీ ధరించి ఉన్నాడని గత రాత్రి చనిపోయి ఉండవచ్చని తెలిపారు. మృతుడు భిక్షాటన చేస్తూంటాడని స్థానికులు తెలిపారన్నారు. అన్నోన్ డెడ్ బాడీగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సరస్వతి తెలిపారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి3648 కిలోమీటర్ల పాదయాత్రపూర్తి చేసి నేటికీ నాలుగుసవంత్సరాలు ప్రజలకు నవరత్నాలు అందించడం జరిగింది



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 9.:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘమైన 3648 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసి నేటికీ నాలుగు సవంత్సరాలు అయిన సందర్భంగా కర్లపాలెం లోని వైఎస్ఆర్ జగనన్న కాలనీ దగ్గర గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూన్న నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. ఈ సందర్భంగా తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ ఆనాడు అంతటి సుదీర్ఘమైన పాదయాత్ర చేయటం వలనే రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని ఒక అద్భుతమైన మరియు ప్రజారంజకమైన మ్యానిపెస్టో తయారు చేయగలిగాడు మరియు నవరత్నాలు ను ప్రజలకు అందించ గలిగాడు అని తెలియ జేశారు. ఇంత మంచి వ్యక్తినీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించిన దివంగత మహానేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్, దొంతిరెడ్డి శివారెడ్డి మరియు షేక్ కరిముల్ల ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ




బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 9.: స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంవద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 74వ రోజు చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కరణం బలరామ మూర్తి సతీమణి కరణం సునీత గారి పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా సహకరించండి : కార్మికులకు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య సూచన



ఏర్పేడు, జనవరి 9: ఏర్పేడు గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా పారిశుధ్య కార్మికులు కృషి చేయాలి అని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య సూచించారు. మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్య దర్శి ముని కృష్ణారెడ్డి, సర్పంచ్ నల్ల పాలెం శివయ్యలు పారిశుధ్య కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రానన్ను వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా కార్మికులు తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. దీంతోపాటు సెలవులు ఎక్కువగా పెట్టకుండా కార్మికులు అందుబాటులో ఉండాలన్నారు. కరోనా ను దృష్టిలో ఉంచుకొని విధిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామంలోని అన్ని

## శ్రీ శ్రీ శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి ఆరాధన మహొత్సవంలో పాల్గొన్న కనకారావు



జి.కొండూరు:జనవరి 09(ప్రజాపాలన ప్రతినిధి, :గుంటూరులో శ్రీ శ్రీ శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి ద్వితీయ ఆరాధన మహొత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకారావు ముఖ్య అతిథిగా పాల్గొని త్యాగరాజు స్వామి వారి విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగానే తొండపు మల్లయ్య,శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం,అలాగే నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు తుళ్ళూరు సూరిబాబు, తెన్నేటి సోము,కానుమోలు సురేష్,నిడుముక్కల రాంబాబు,పలువురు సంఘ నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వర్గాల పక్షపాతి వైఎస్ జగన్మోహన్ రెడ్డి: శివ శంకరరావు కితాబు

జి.కొండూరు:జనవరి 09(ప్రజాపాలన ప్రతినిధి):మైలవరం నియోజవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలోని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మైలవరం నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ నాయకులు నిడుముక్కల శివశంకరరావు సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ,మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడుగు,బలహీన వర్గాల



బీసీల పక్షపాతి అన్నారు. బీసీ వర్గాల అభ్యున్నితి కోసం జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అలాగే బీసీ లకు రాజకీయంగా,సామాజిక న్యాయం చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడిగా,రెండవసారి నియమించిన జంగా కృష్ణమూర్తిని నియమించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నిడుముక్కల శివ శంకరరావు గుంటూరులోని జంగా కృష్ణమూర్తి ఇంటిని సందర్శించి,రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు జంగా కృష్ణమూర్తికి నూతన సంవత్సర -సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జంగా కృష్ణమూర్తి ఎమ్మెల్యేగా ఎంతో కృషి చేశారని అందుకే రెండవసారి రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షుడిగా పదవి వరించిందని శివశంకరరావు తెలియచేసారు.

## శాంక్షన్ అయిన పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేసిన లబ్ధిదారులు




జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా కిర్లంపూడి జనవరి 9: కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో నూతనంగా శాంక్షన్ అయినా పింఛన్లు పంపిణీ చేయకుండా నిలుపుదల చేశారని కిర్లంపూడి ఎంపీడీవో ఆఫీస్ ముందు నిరసన తెలియజేసిన లబ్ధిదారులు వారికి మద్దతుగా కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి నిరసన దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా కాశీ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా ఏలి బండి చెల్లయమ్మ , ఇంటి మహాలక్ష్మి, వంశెట్టి బోసు, లకు నూతనంగా పింఛన్ లు శాంక్షన్ అవుతే ఒకటో తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు పంపిణీ చేయకుండా రాజకీయ ఒత్తుడులతో నిలుపుదల చేయించారని ఈరోజుతో పింఛన్లు పంపిణీ ఆఖరి రోజు కావడంతో వీటిని వెనక్కి పంపిస్తే లబ్ధిదారులకు అందకుండా చేయడం కోసం ఈ విధమైన చర్యలకు పాల్పడ్డారని ఇప్పటికైనా అర్హులైన పింఛన్దారులందరికీ పింఛన్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు లేదంటే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయుడు బాబురావు, ఇంటి తమ్మాజీ, ఇంటి చెల్లారావు, గండే చల్లారావు, గండే రామలక్ష్మమూర్తి, బేతాళ బాబ్జి, ఇంటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## మరియమాత 12వ వార్షికోత్సవ ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి:మండ ల పరిధిలోని పాత బెల్లంకొండ వారి పాలెంలో వేంచేసి యున్న మరియమాత విగ్రహం దగ్గర 12వ వార్షికోత్స వ వేడుకలు స్థానిక ప్రజల ఆధ్వర్యంలో జరుగుచు న్నాయి ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మరియమాత కృపకు పాత్రులయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా బిషప్ పాస్టర్లు తదితరులు ఆమెను ఘనంగా సత్కరించి దీ వించారు.

## ఉప్పరపాలెంలో గడపగడపకు కార్యక్రమం



పొన్నూరు జనవరి9( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామంలో సోమవారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వివిధ శాఖల అధికారులతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించి బుక్లెట్ ద్వారా వాళ్ళు పొందిన పథకాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో సారి వైయస్సార్సీపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కార్యక్రమంలో ఎమ్మెల్యే రోశయ్య ప్రజలను అభ్యర్థించారు. గ్రామంలో అడుగడుగున ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్న సీఐ సతీష్



నందిగామ జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి:శనగ పా డు రోడ్లో ప్రమాదపు మలుపులు రోడ్డు సరిగ్గా లేకపో వడం వల్ల ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ఇటీవల చని పోయాడుదీనిపై వెంటనే స్పందించిన కమిషనర్ కాం తిరాణా టాటా డిసిపి మేరీ ప్రశాంతి ఏసీబీ నాగేశ్వర రెడ్డి ఆ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా ఉండాలని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవా లని సీఐ సతీష్ కు ఆదేశాలు జారీ చేశారుకమీషనర్ డిసిపి ఏసీపీ ఆదేశాల మేరకు హుటాహుటిన రంగం లోకి దిగిన సీఐసోమవారం రోడ్డుకు ఇరువైపులు అ డ్డుగా ఉన్న చెట్లు తొలగించారు అదేవిధంగా ప్రమాద పు మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారురోడ్డు గుంతలు ఉన్నచోట మట్టితో మరమ్మతు లు చేశారు ఈ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా ప్ర త్యేక చర్యలు తీసుకున్నారుఈ రోడ్డులో వెళ్ళే వాహ నదారులు ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచిక బోర్డులు రోడ్డు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు తొల గించి రోడ్డు మరమ్మతులు చేసిన సీఐ సతీష్ కు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టు పందు దొర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## 162 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని 162 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రా జగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో పేదలకు ఆహారాన్ని అందించే గొప్ప ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ ను ఎట్టకేలకు ఎన్ని ఇబ్బం దు లు ఎదుర్కొన్న కొనసాగిస్తూ వస్తున్నారు అదే క్రమం లో సోమవారం కూడా 162 రోజు కొనసాగించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు అయినా క్రమంలో ఎన్టీఆర్ పేరు మీ దగా కేకులు కట్ చేశారుసోమవారం చిల్లకల్లు గ్రామ వాస్తవ్యులు దోగుపర్తి నాగయ్య పేరున వారి కు మా రులైన నరసింహారావు (బాబు ), దోగుపర్తి నాగభూ షణం, లక్ష్మణ్ రావు వితరణతో అన్న క్యాంటీన్లో అ న్న ప్రసాదం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు,సుధాకర్, షేక్ నాగుల్ మీరా, వేటా వెంకయ్య, గంజి కొండ, సర్వేపల్లి శ్రీను , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జగ్గంపేట జనవరి9: ఫాతిమా షేక్ జన్మదిన పురస్కరించుకుని జగ్గంపేట ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ఉపాధ్యాయుని ఫాతిమాకు వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు తొలితరం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ అన్నారు ఎక్కడైతే అవమానం పడ్డారు అక్కడే ఒక ఉపాధ్యాయునిగా గౌరవించబడ్డారు ఫాతిమా షేక్ తనకు ఎన్ని అవమానాలు ఎదురైనా కేవలం పేద బాలికలకు విద్య నేర్పించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఒక మహిళ మూర్తి చిన్నతనం లోనే తన తల్లిదండ్రులను కోల్పోయినారు తన సహోదరుడు ఉస్మాన్ షేక్ పర్యావరణంలో పెరిగి పెద్ద అయ్యారు ధార్మిక విద్యను ఉర్దూను చదవడం రాయడం నేర్చుకున్నారు ఉపాధ్యాయునిగా పాఠశాలలో చేరుట కొరకు ఉపాధ్యాయ డిగ్రీ సాధించినారు అనంతరం జ్యోతి సావిత్రిబాయి పూలేల దంపతులు విద్యాలయములో ఉపాధ్యాయునిగా చేరుట కొరకు మరాఠీ ఇంగ్లీష్ భాషలను నేర్చుకున్నారు 1848వ సంవత్సరం జనవరి 1న పూణేలో బుధవార్ పేటలో మొదటి పాఠశాల ప్రారంభించినప్పుడు సావిత్రిబాయి పూలే తో కలిసి ఫాతిమా షేక్ మొదటి తరం ఉపాధ్యాయులుగా చేరినారు దళితులు అణగారిన వర్గాల మహిళలకు విద్య బోధించేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆ పోరాటంలో ఫాతిమా షేక్ కూడా వారు వెన్నంటే ఉన్నారు కానీ సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ఇద్దరూ కలిసి సమస్యలు సృష్టించే వారికి తలవంచకుండ మహిళల విద్య కోసం మరింత పాటు పడ్డారు సావిత్రిబాయి పూలే లేనప్పుడు స్కూల్ బాధ్యతల్ని ఫాతిమా షేక్ చూసుకునేవారు అని గవర్నమెంట్ ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ కె విజయ్ భాస్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎన్ రవీంద్ర డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్లు బి ఇందిరా కుమార్ వి వీరభద్ర రావు కె చిరంజీవి కుమార్ జి లోవరాజు ఎస్ సౌజన్య సీనియర్ అసిస్టెంట్ జి సంధ్య అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పి సబిత తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమమును నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 9.: ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలి,నిర్దేశించిన గడువులోపు సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి. ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. 2023 జనవరి 9 వ తేది సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్. ప్రజల సమస్యల సత్వర పరిష్కర వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు స్పందన కార్యక్రమంలో తమ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ప్రతీ పిటీషనర్ తో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వారి పిటీషన్లకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో వారి సమస్యలను విని సమస్య పరిష్కరం చేస్తామనే భరోసా వారికి కల్పించాలన్నారు. చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు ఫిర్యాది దారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 33మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ తో పాటు స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో వైసీపీ నాలుగేళ్ల సంబరాలు



పొన్నూరు జనవరి9( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం వైయస్సార్ సిపి కార్యాలయంలో సోమవారం ప్రజా సంకల్పయాత్ర నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పార్టీ శ్రేణులతో కలిసి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనలేక టిడిపి, జనసేన పార్టీలు దుష్ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజా భద్రత కొరకే ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తీసుకు వచ్చిందని దాన్ని ప్రతిపక్షాలు తప్పు పట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు రక్షణ ప్రభుత్వ బాధ్యతని ప్రభుత్వ జీవో అన్ని పార్టీలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. సంక్షేమాన్ని అభివృద్ధిని ఓర్వలేని టిడిపి జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ సిపి రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు





బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 9 :సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల26వ తేదీన పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేసే శకటాలు,స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు గ్రౌండ్స్ లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు,చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే వారికీ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు వచ్చే పిల్లలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆమె చెప్పారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువులోగా అర్జీలను పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వారం లో వచ్చిన అర్జీలను.పరిష్కరించాలన్నారు. ఒకే సమస్య పై పదే పదే అర్జీలు వస్తే సహించేది లేదని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో అన్ని మండల,గ్రామ పంచాయతీ స్థాయిల్లో గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,మత్స్య శాఖ జె.డి సురేష్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ , సి.పి.ఓ భరత్ కుమార్,డి.ఎం. హ్.ఓ డ్రా.విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ వీలీమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి, ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకలవీధి పేరు మార్చితే ఊరుకునేది లేదు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: లక్ష్మీవారపుపేటలో 1939 నుంచి ఉన్న ఎరుకల వీధి పేరును మార్చడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని బహుజన ఐక్య వేదిక నాయకులు హెచ్చరించారు. ఇటీవల ఆవీధి పేరుఉన్న బోర్డును కొందరు దుండగులు కూల్చివేయడంతో ఏకలవ్య ఎరుకల సంఘం తీవ్ర నిరసన తెలిపింది. సంఘం ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీవారపు పేటలో ఉన్న ఎరుకల వీధిలో సమావేశం నిర్వహించారు. వివిధ సంఘాలు,పార్టీల నాయకులు హాజరయ్యారు. ఏకలవ్య ఎరుకల సంఘం తరుపున పునః ప్రతిష్ట చేసిన ఎరుకలవీధి పేరున ఉన్న బోర్డును నాయకులు ప్రారంభించారు. తొలుత సమావేశంలో పాల్గొన్న నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మల్లి భాస్కరరావు,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్, తిమ్మసర్తి నాగేశ్వరరావు,హెచ్.ఆర్.ఎఫ్.ఐ. డైరెక్టర్ లోసు భూషణరావు (శ్రీకాకుళం),పి.భగవాన్ (విజయనగరం),ఎ.ఈ. కె.తాతారావు,ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాద శ్రీనుగారం,ఎం.రామకృష్ణ,అగదల సుదర్శనం,పి.భగవాన్,గాద అన్నవరం,వలుపు సుబ్బారావు ( మహేంద్రవాడ),ఎ.పి.టి.డబ్ల్యు స్కూల్ అసోసియేషన్ నాయకుడు కార రంగారావు,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోరుకొండ చిరంజీవి,కె.నారాయణరావు తదితరులు ఎరుకలకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉన్న ఎరుకలను ఇబ్బంది పెట్టాలనుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎరుకల వీధి పేరున వ్రాసిఉన్న బోర్డు కూల్చివేత ఇక్కడి ఆకతాయిల చేసిన పనిగా భావిస్తున్నాం. ఉద్దేశపూర్వకంగా చేస్తే మాత్రం అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సంకల్పానికి నాలుగేళ్లు పూర్తి

సత్తెనపల్లి:ప్రజా పాలన వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్రకు నేటికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా... నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి :రాంబాబు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సంకల్ప యాత్ర అనుభవాలతోనే నవరత్నాల పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాయపాటి పురుషోత్తం,రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, గుజ్జర్లపూడి సతీష్ ,కో.అప్షన్ మెంబర్ మౌలాలి,ఆకుల హనుమంతరావు, కుకూట్ల శ్రీను, వల్లెం నరసింహారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్రకు నేటికి నాలుగేళు పూర్తయిన సందర్భంగా... నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సంకల్ప యాత్ర అనుభవాలతోనే నవరత్నాల పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాయపాటి పురుషోత్తం,రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, గుజ్జర్లపూడి సతీష్ ,కో.అప్షన్ మెంబర్ మౌలాలి,ఆకుల హనుమంతరావు, కుకూట్ల శ్రీను, వల్లెం నరసింహారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


## జనవరి 10 అనుశ్రీ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం...



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జనవరి 10న అనుశ్రీ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మెగా రక్తదాన శిబిరం స్థానిక సాయి కృష్ణ థియేటర్లో సిటీ కార్యదర్శి విన్నావాసు సంయుక్త కార్యదర్శి చక్రపాణి ఠాగూర్ మరియు రాంబాబు మరియు విన్నవాసం మిత్ర బృందం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం జరిగిన రక్తదాన శిబిరంలో కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ గెడ్డం నాగరాజు ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిలు పైడిరాజు ,నల్లంశెట్టి వీరబాబు ,కార్యదర్శి అల్లాటిరాజు సురేష్ నాయుడు ,గుణ్ణం శ్యాంసుందర్ ,సంయుక్త కార్యదర్శి ఠాగూర్, జనసేన నాయకులు సంజీవ్,బయ్యపునీడి సూర్య, బబ్బు,మంచాల సునీల్, రవి, కళ్యాణ్, చంద్ర,చింతా మణికంఠ,కుంది రాము, విక్టరీ వాసు, ఖాన్ ,లావరాజు దుర్గ,,ప్రవీణ్రాధాకృష్ణ,సింహాద్రి,సామెల్,శివ, ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ కి యంగ్ హీరో సర్ ప్రైజ్!



విభిన్నమైన సినిమాలతో కెరీర్ లో దూసుకుపోతున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. తను కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వినరో భాగ్యము విష్ణుకథ'. స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ద్వారా మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. కష్మీర పరదేశి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 17న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. రీసెంట్ 'వైబ్ ఆఫ్ వినరో భాగ్యము విష్ణుకథ'అంటూ గ్లిమ్స్ ని విడుదల చేశారు. సరికొత్త నేపథ్యంలో సాగే కథ కావడంతో గ్లిమ్స్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. తాజాగా విడుదల చేసిన 'వాసవ సుహాస...' అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేస్తే ఇది కూడా యూత్ ని విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాల్ని పెంచేసింది. నేపథ్యంలో ఈ మూవీ టీజర్ ని జనవరి 9న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ ఇదే రోజున సమంత టైటిల్ పాత్రలో నటించిన గుణశేఖర్ మూవీ'శాకుంతలం' ట్రైలర్ రిలీజ్ అవుతుండటంతో 'వినరో భాగ్యము విష్ణుకథ' టీజర్ ని వాయిదా వేశారు. 9న రిలీజ్ చేయాల్సిన ఈ మూవీ టీజర్ ని జనవరి 10 ఉదయం 10:30 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని హీరో కిరణ్ అబ్బవరం సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. అందే కాకుండా మరో ఆసక్తికరమైప విషయాన్ని వెల్లడించాడు.టీజర్ కు చిన్న అంతరాయం.. అయితే మీ ఎదురుచూపులకు విలువకు తగ్గ రీతిలో టీజర్ వుంటుంది. మరి టీజర్ లో అల్లు అర్జున్ గారి ఫ్యాన్స్ అల వైకుంఠపురములో'అభిమానులకు ఆ సర్ ప్రైజ్ ఏంటో తెలియాలంటే మంగళవారం ఉదయం 10:30 గంటల వరకు వేచి చూడాల్సిందే.

# దసరా లీక్స్.. గట్టిగా ఇస్తాం ఆగండంటున్న మేకర్స్..!



నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ దసరా. ఈ సినిమాను ఎస్.ఎల్.వి సినిమాస్ బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. నాని కెరీర్ లో ఇంత భారీ బడ్జెట్ తో వస్తున్న ఫస్ట్ మూవీ ఇదే. సినిమాలో నాని రఫ్ లుక్ తో అదరగొట్టనున్నారు. ఇప్పటికే ప్రచార చిత్రాలతో దసరా సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక దసరా సినిమాపై ఏర్పడ్డ ఈ బజ్ తో సినిమా నుంచి కొన్ని లీక్స్ ప్రారంభమయ్యాయి.సినిమా షూటింగ్ స్పాట్ నుంచే ఈ లీక్స్ అయినట్టుగా తెలుస్తుంది. అయితే దీనిపై అలర్ట్ అయిన చిత్ర యూనిట్ దసరా నుంచి లీక్డ్ వీడియో బయటకు వచ్చింది. ఫ్యాన్స్ అంతా కొద్ది రోజులు వెయిట్ చేస్తే మీకు కావాల్సిన అప్డేట్ గట్టిగా ఇస్తాం అన్నారు. దసరా టీం సినిమాలో నాని మాట్లాడే యాసతో ఈ కామెంట్ పెట్టడం ఫ్యాన్స్ ని అలరిస్తుంది.ఇక కెరీర్ లో కొత్తగా ప్రయత్నించడంలో ఎప్పుడూ ముందుండే నాని ఫస్ట్ టైం ఊర మాస్ పాత్రలో కనిపిస్తున్నారు. దసరా సినిమా నాని కెరీర్ లో ప్రత్యేకమైన సినిమా గా నిలుస్తుందని చెబుతున్నారు.మార్చి 30న రిలీజ్ ఫిక్స్ చేసిన ఈ సినిమాపై ఇప్పటికే సూపర్ క్రేజ్ రాగా సినిమాపై మరింత బజ్ తెచ్చేందుకు మేకర్స్ దృష్టి పెడుతున్నారు. నాని సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్నారు.నాని కీర్తి సురేష్ ఈ ఇద్దరు ఆల్రెడీ నేను లోకల్ సినిమా లో జత కట్టారు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. మళ్లీ ఇద్దరు కలిసి దసరా కోసం కలిసి నటించారు. సినిమాలో కీర్తి సురేష్ కూడా పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తుందని తెలుస్తుంది. తెలంగాణా బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ సబ్జెక్ట్ తో వస్తున్న దసరా సినిమా నాని కెరీర్ కి మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు.పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాపై క్రేజ్ పెంచేందుకు నాని రీసెంట్ గా ఫ్యాన్స్ మీట్ కూడా ఏర్పాటు చేశాడు.

# జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డాను.. సమంత ఎమోషనల్..!




గుణశేఖర్ దర్శకత్వంలో దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ నిర్మిస్తున్న సినిమా శాకుంతలం. సమంత ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లేటెస్ట్ గా జరిగింది. కొన్నాళ్లుగా మయోసైటిస్ కారణంగా మీడియా కు దూరంగా ఉంటూ వచ్చిన సమంత ఆఫ్టర్ షార్ట్ గ్యాప్ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు. డైరెక్టర్ గుణశేఖర్ మాట్లడుతూ ఎమోషనల్ అవగా ఆయనతో పాటు సమంత కూడా ఎమోషనల్ అయ్యారు. ఇక శాకుంతలమ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో సమంత మాట్లాడుతూ చాలా రోజులుగా ఈ టైం కోసం ఎదురు చూస్తున్నా.. శాకుంతలం తన మనసుకి చాలా దగ్గరైన సినిమా అని అన్నారు. గుణశేఖర్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆయన కష్టాన్ని చూసి ఓపిక తెచ్చుకుని ఇక్కడికి వచ్చానని అన్నారు సమంత. కొంతమందికి సినిమా వాళ్ల జీవితంలో భాగంగా ఉంటుంది. కానీ గుణశేఖర్ గారికి సినిమానే జీవితం. ఆయన ప్రతి సినిమాకు పెట్టినట్టుగానే ఈ సినిమాకు ప్రాణం పెట్టారని అన్నారు సమంత.కథ వినగానే సినిమా ఎలా తీస్తారా అన్న డౌట్ వచ్చింది. కానీ మన ఊహకు దాటి సినిమా కొన్ని సార్లు జరుగుతుంది. శాకుంతలం చూశాక నాకూ అదే అనిపించిందని అన్నారు సమంత. సినిమా చూశాక గుణశేఖర్ కాళ్ల మీద పడ్డానని అన్నారు సమంత. ఈ సినిమాకు సపోర్ట్ గా నిలిచినందుకు దిల్ రాజు గారికి థ్యాంక్స్ అని చెప్పారు సమంత. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కుంటూ వస్తున్నా కానీ ఒక్కటి మాత్రం ఎప్పటికీ మారదు. అదే సినిమా.. సినిమాను నేను ఎంతగా ప్రేమిస్తానో సినిమా కూడా నన్ను అంతగా ప్రేమిస్తుంది. ఈ మూవీ తో మీ ప్రేమ ఇంకా పెరగాలని అనుకుంటున్నానని అన్నారు సమంత.వేదిక మీద సమంత మాట్లాడటం మొదలు పెట్టిన టైం లో ఆమె ఫ్యాన్స్ అరిచి గోలలు చేశారు. ఓ విధంగా అనారోగ్యం తో ఉన్న సమంతకు ఫ్యాన్స్ ఇచ్చిన ఈ బూస్టింగ్ ఆమెని త్వరగా కోలుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. సౌత్ లో ముఖ్యంగా తెలుగులో ఏదైనా ప్రయోగాలు చేయాలి అంటే అది సమంత మాత్రమే అనేలా ప్రూవ్ చేసుకుంటుంది సమంత.

# అతిలోక సుందరి వారసురాలవ్వడం ఆమె అదృష్టం




అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా ఆమె కుమార్తె జాన్వీ కపూర్ తెరంగేట్రం చేసిన విషయం తెల్సిందే. శ్రీదేవి బతికి ఉన్న సమయంలోనే జాన్వీ కపూర్ మొదటి సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. కానీ శ్రీదేవి చనిపోయిన తర్వాత జాన్వీ మొదటి సినిమా విడుదల అయ్యింది. హిందీలో ఇప్పటికే పలు సినిమాలో జాన్వీ కపూర్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.సినిమాలు మరియు సిరీస్ లతో జాన్వీ కపూర్ ఇప్పటి వరకు ఉత్తర భారతంలో సక్సెస్ లను దక్కించుకోలేక పోయింది. కేవలం హాట్ ఫోటో షూట్స్ మరియు వీడియోల కారణంగానే అక్కడ గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా శ్రీదేవి వారసురాలు అవ్వడం మరియు బోనీ కపూర్ కూతుర అవ్వడం వల్ల అక్కడ చాలా సినిమాలే చేసింది.సక్సెస్ లేకున్నా అక్కడ ఆఫర్లు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఆమెకు పెద్దగా అక్కడ క్రేజ్ దక్కడం లేదు. అయినా కూడా ఆఫర్లు అయితే వస్తున్నాయి. హిందీలో తక్కువ పారితోషికంతో సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ సౌత్ సినిమాల విషయానికి వస్తే మాత్రం డబుల్ పారితోషికం డిమాండ్ చేస్తోంది. అంతే కాకుండా పలు కండీషన్స్ పెడుతుందట.శ్రీదేవి కి సౌత్ లో ముఖ్యంగా తెలుగు లో ఉన్న క్రేజ్ కారణంగా జాన్వీ కపూర్ ను తెలుగు సినిమా ల్లో చూపించాలని తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. స్టార్ హీరోలు కూడా జాన్వీ కపూర్ తో నటించేందుకు ఆసక్తిగా ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే జాన్వీ కపూర్ ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ వంటి బడా హీరోల సినిమాలతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.హిందీలో సక్సెస్ లు లేకపోవడంతో చాలా తక్కువ పారితోషికం ను ఈ అమ్మడికి నిర్మాతలు ఆఫర్ చేస్తున్నారట. కానీ టాలీవుడ్ లో మాత్రం ఈమెకు ఉన్న క్రేజ్ మరియు ఈమెకు ఉన్న ఫాలోయింగ్ నేపథ్యంలో భారీ పారితోషికంను డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.ఇటీవల ఒక టాలీవుడ్ స్టార్ హీరో సినిమాకు ఈమె కోటికి పైగా డిమాండ్ చేసింది అనేది టాక్. ఆమె అడిగినంత పారితోషికం ఇచ్చేందుకు కూడా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఈ ఏడాది కాకున్నా వచ్చే ఏడాదిలో అయినా జాన్వీ కపూర్ తెలుగు సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం కన్ఫర్మ్ అయ్యింది. తెలుగు లో రెండు మూడు సక్సెస్ లు పడితే కచ్చితంగా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా జాన్వీ కపూర్ నిలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# అక్కినేని హీరోలందరితో బుట్టబొమ్మ రొమాన్స్!



కింగ్ నాగార్జునతో బుట్టబొమ్మ పూజాహెగ్డే కలిసి పని చేసిందా? ఇద్దరు సైలెంట్ గా షూట్ పూర్తి చేసి సర్ ప్రైజ్ చేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. మరి ఇద్దరు ఏ సినిమాలో జంటగా నటించినట్లు? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. ఈ కాంబో చేతులు కలిపింది సినిమా కోసం కాదు. ఓ కమర్షియల్ యాడ్ కోసం అని తెలుస్తోంది. శనివారం ఇద్దరి మధ్య ఈ యాడ్ షూట్ జరిగింది.దానికి సంబంధించిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన అభిమానులు ఇదేం సర్ ప్రైజ్ అంటూ సందేహిస్తున్నారు. ఇదొక ఫ్రూట్ జ్యూస్ డ్రింక్ బ్రాండ్ యాడ్. ఈ ప్రకటనలో నాగార్జున –పూజా హెగ్డే సాధారణ శైలికి భిన్నంగా కనిపించారు. యాడ్ ప్రసారం అయితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.ఇద్దరు బ్రాండ్స్ ని ఎండార్స్ చేయడంలో ఆరితేరిన వారే. నాగార్జున చాలా కాలంగా కమర్షియల్స్ చేస్తున్నారు. గత కొంత కాలంగా ఆయన సినిమాల కన్నా ఎక్కువగా యాడ్స్ చేస్తున్నారు. వాటి ద్వారానే కోట్ల ఆదాయం ఆర్జిస్తున్నారు. ఇక నటిగా పాపులర్ అయిన తర్వాత పూజాహెగ్డే కమర్షియల్స్ బాగానే చేస్తోంది.వివిధ ప్రొడక్ట్ లకు ప్రచారకర్తగా వ్యవరించి రెండు చేతులా సంపాదిస్తుంది. అయితే అమ్మడికి ఈ ఏడాది నిరాశే ఎదురైంది. విడుదలైన స్టార్ హీరోల చిత్రాల్ని బాక్సాఫీస్ వద్ద ఘోరంగా బోల్తా కొట్టాయి. బాలీవుడ్ లోనూ అదే పరిస్థితి. ఆ రకంగా టాలీవుడ్..కోలీవుడ్ తో పాటు నిరాశ తప్పలేదు. అమ్మడు నాగార్జున తనయులు నాగచైతన్య..అఖిల్ తోనూ రొమాన్స్ చేసిన సంగతి తెలిసిందే. చైతన్యతో 'ఒక లైలా కోసంలో'....అఖిల్ తో 'బ్యాచిలర్' సినిమా చేసింది. తాజాగా కింగ్ తో యాడ్ లోనూ కలిసి నటించింది. ఆ రకగా అక్కినేని హీరోలందరితో అమ్మడు రొమాన్స్ చేసింది. నాగార్జునతో ఓ సినిమా కూడా చేసేస్తే బ్యాలెన్స్ అయిపోతుంది. ప్రస్తుతం నాగార్జున రైటర్ ప్రసన్న కుమార్ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు.

# యంగ్ టైగర్ లాస్ ఏంజిల్స్ లోనూ చించేసాడుగా!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇప్పటివరకూ ప్రేక్షకాభిమానులు సహా మీడియాకి మంచి నటుడిగానే పరిచయం. నటుడిగా ఎంట్రీ ఇచ్చిన కొన్నాళ్లకే తెలుగు దేశం పార్టీ తరుపున ప్రచార బరిలోకి దిగి తనదైన వాక్చుతర్యంతో ఆకట్టుకున్నారు. దీంతో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత..నారా చంద్రబాబు నాయుడు తర్వాత పార్టీ నడిపించే సత్తా ఉన్న వారని అందరికీ అర్ధమైంది.ప్రచార సభల్లో తనదైన శైలి వాక్చుతర్యంతో ఆకట్టుకోవడం చిన్న విషయం కాదు. టైగర్ కెరీర్ ఆరంభంలోనే తానో గొప్ప లీడర్ క్వాలిటీస్ ఉన్న వ్యక్తిగా పాపులర్ అయ్యాడు. తాజాగా 'ఆర్ ఆర్ ఆర్' సినిమాతో తనలో దాగిన అన్నిరకాల ప్రతిభల్ని ఒక్కొక్కటిగా తీస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ సినిమాకి మలయాళం మినహా అన్ని భాషల్లోనూ టైగర్ సొంతంగా డబ్బింగ్ చెప్పారు.అటుపై 'ఆర్ ఆర్ ఆర్' జపాన్ రిలీజ్ సందర్భంగా ఏకంగా జపనీస్ భాషలోనే స్పీచ్ ఇచ్చి ఆకట్టుకున్నారు. దీంతో తెలుగు..ఇంగ్లీష్..హిందీతో పాటు జపానీస్ కూడా తెలుసులే అనుకున్నారంతా.

కానీ తారక్ లో అంతకు మించిన భాషా నైపుణ్యం దాగి ఉందని మరోసారి లాస్ ఎంజిల్స్ వేదికగా ప్రూవ్ అయింది. 'ఆర్ ఆర్ ఆర్' ఇటీవల లాస్ ఏంజిల్స్లోని డీజీఏ థియేటర్లో స్క్రీనింగ్ అయింది.ఈ షోకి ఎన్టీఆర్ .. రాజమౌళి సహా అంతా హాజరయ్యారు. ఇదే వేకదిపై తారక్ అమెరికన్ యాసతో అదరగొట్టేసారు. అమెరికన్ వెస్ట్రన్ ప్రజల్ని తన భాషతో సర్ ప్రైజ్ చేసారు. తారక్ లో ఆ స్లాంగ్ చూసి మీడియా సైతం షాక్ అయింది. ఓ తెలుగు నటుడు..భారతీయుడు అమెరికన్ లాంగ్వేజ్ ని ఇరగదీస్తున్నాగా అంటూ అంతా ముక్కుమీద వేలేసుకుని సైలెంట్ అయిపోయారు.అమెరికన్ యాసతో పశ్చిమాన్ని మరోసారి అబ్బురపరిచాడు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com